తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
27 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 190
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## చలితో ఉత్తరాది గజగజ

దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ,**
జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. -మిగతా 3 లో



# మనమంతా కలిసి పనిచేద్దాం రండి

- తెలంగాణ అభివృద్ధిలో మిరు భాగస్వాములు కండి
- మిపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,తరంగాలు**
కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు -మిగతా 3 లో



## సినిమా వాళ్ళను బెదరించే ప్రయత్నం

- సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,**
సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే.. అందుకు కారణమైన -మిగతా 3 లో



## మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

- బిజెపి గెలుపు వెనక సిఇసి ఉంది
- బెళగావి సదస్సులో రాహుల్ ఆరోపణలు

**బెంగళూరు,తరంగాలు**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బెళగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. ఓటర్ల జాబితాలో కుట్ర జరిగిందని ఆరోపించారు. -మిగతా 3 లో

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

- ఎయిమ్స్‌లో చికిత్స పొందుతు మృతి
- ఆర్థికమంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
- పలువురు ప్రముఖుల సంతాపం





**న్యూఢిలీతరంగాలు**
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్ చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ అస్వస్థతకు -మిగతా 3 లో




## ఇండియా కూటమిలో భగ్గుమన్న విభేదాలు

ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

**న్యూఢిల్లీ, తరంగాలు**
ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు -మిగతా 3 లో

# నో బెన్‌ఫిట్ షోస్



- శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు
- నో..టిక్కెట్ రేట్స్ హైక్
- తేల్చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటిలదే

**హైదరాబాద్,తరంగాలు**
అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. దీంతో ఇకముందు తెలంగాణ సినిమాల విడుదల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా షోలు వేసి, అధిక డబ్బులు వసూలు చేసే ఆగత్యం ఉండదు. చిన్న థియేటర్లు ఇది లబ్ది చేకూర్చనుంది. సామాన్యుడికి కూడా సినిమా చూసే భాగ్యం కలుగనుంది. సంక్రాంతి సినిమాల నుంచే ఇది ప్రారంభం కానుంది.కమాండ్ కంట్రోల్ సెంటర్ లో -మిగతా 3 లో



## గ్రూప్-1 భర్తీకి తొలగిన అడ్డంకులు

గ్రూప్-1 భర్తీకి తొలగిన అడ్డంకులు
పిటిషన్‌లను కొట్టేసిన హైకోర్టు

**హైదరాబాద్**
గ్రూప్-1 పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అయ్యింది. హైకోర్టులో దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువడింది. దీంతో దీనికి చెందిన అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో లీకేజీ కారణంగా రద్దు -మిగతా 3 లో

తరంగాలు

# ఖరీదైన కారుకు మంటలు

-45 నిమిషాలు శ్రమించి మంటలు ఆర్పివేసిన సిబ్బంది



ముంబై,తరంగాలు

మహారాష్ట్ర ముంబైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్‌లో కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది. బుధవారం రాత్రి 10:20 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.

# జొమాటో బాయ్‌ను నిలదీసిన సుమిత్ హర్దియా

దీపావళి రోజు రాముని వస్త్రాధరణలో డెలివరీ చేస్తారా..?



న్యూడిల్లీ, తరంగాలు

దీపావళి రోజున రాముని వేషంలో వస్తారా?.. ఇది శాంటా క్లాజ్ వేషధారణలో ఉన్న ఓ ఫుడ్ డెలివరీ బాయ్‌కి ఎదురైన ప్రశ్న. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో.. క్రిస్మస్ కావడంతో శాంటా క్లాజ్ దుస్తులు వేసుకున్న ఓ జొమాటో డెలివరీ బాయ్ వినియోగధారులకు ఫుడ్ సప్లయ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హిందూ జాగరన్ మంచ్ ఇండోర్ అధ్యక్షుడు సుమిత్ హర్దియా అతడిని అడ్డుకున్నారు. మీరు శాంటా క్లాజ్‌లా దుస్తులు ధరించి ఆర్డర్‌ని డెలివరి చేస్తున్నారా అని ప్రశ్నించాడు. దీంతా ఆ ఏజెంట్ అవునని చెప్పాడు. ఇలాగే దీపావళి పండుగ నాడు ఎప్పుడైనా రాముని వేశం వేసుకుని ప్రజల ఇండ్లకు వెళ్లారా అని నిలదీశారు. లేదని, కానీ ఇప్పుడు మాత్రం కంపెనీ ఆదేశాలతోనే ఈ దుస్తులు ధరించాలని, ప్రజలకు సందేశం ఇవ్వాలని చెప్పిందని డెలివరీ బదులిచ్చారు. అనంతరం ఆ దుస్తులను అతడు విప్పేశాడు. మనం హిందువులం. ఇలాంటి దుస్తులు వేసుకుని పిల్లలకు ఏం సందేశం ఇస్తున్నామని సుమిత్ ప్రశ్నించారు. అలాంటి సందేశం ఏదైనా ఇవ్వాలనుకుంటే శాంటాక్లాస్ దుస్తులు వేసుకోవడం తప్పనిసరా అన్నారు. అలాంటప్పుడు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజావ్‌లా కూడా దుస్తులు ధరించాలని తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నది.

# తెలంగాణలో భిన్నమైన వాతావరణం



హైదరాబాద్, తరంగాలు

తెలంగాణలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. మంగళవారం నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతుండగా, పగటిపూట టెంపరేచర్లు భారీగా పడిపోతున్నాయి. చాలా జిల్లాల్లో పగటి పూట ఉష్ణోగ్రతలు 25 డిగ్రీలుగా రికార్డయ్యాయి. మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో నిన్నటి నుంచి చిరుజల్లులు పడుతున్నాయి. వాతావరణం చల్లగా మారిపోయింది.

# ఎమ్మెల్యేపై కోడిగుడ్లతో దాడి

బెంగళూరు, తరంగాలు

కర్ణాటక మాజీ మంత్రి, రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే, బీజేపీ నేత మునిరత్న నాయుడిపై కొందరూ గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడి చేశారు. అత్యాచారం కేసులో అరెస్ట్ అయ్యి మునిరత్న బెయిల్ మీద బయటకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే నేడు వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా.. లక్ష్మినగర్‌లో నిర్వహించిన వేడుకలో మునిరత్న పాల్గొన్నారు. ఈ వేడుక అనంతరం మునిరత్నం తిరిగి వెళుతుండగా.. కొందరు వ్యక్తులు అతడిపై గుడ్లతో దాడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మునిరత్న స్పందిస్తూ.. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ అతని తమ్ముడు నన్ను చంపడానికి కుట్ర పన్నారని ఆరోపించాడు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



తిరుమల, తరంగాలు

వేంకటేశ్వరస్వామిని మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, అమర్నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతియుతంగా, నిజాయితీగా జరగాలని శ్రీవారిని గతంలో కోరుకున్నట్లు గవర్నర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆ దేవ దేవుడిని ప్రజలు ఎలా అయినా ప్రార్థించవచ్చని, ఆ స్వేచ్ఛ భగవంతుడు మనందరికీ ఇచ్చారని ఆయన అన్నారు. మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే నేరాలు చేయాలనుకునే వారి వెన్నులో వణుకు పుడుతుందని ఆయన చెప్పారు. తప్పు ఎవరు చేసినా కఠిన శిక్షలు విధిస్తేనే ఆడవారికి నిజమైన రక్షణ కల్పించిన వాళ్లమవుతామని గవర్నర్ చెప్పుకొచ్చారు. మరోవైపు జనవరి 10 నుంచి 19 వరకూ వైకుంతద్వార దర్శనాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకూ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించనున్నారు. ఆ తర్వాత భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. కోయిల్ ఆళ్వార్ నేపథ్యంలో 7వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. దీంతో 6వ తేదీన ఎలాంటి సిఫారసు లేఖలను తీసుకోమని ఆలయ అధికారులు తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో కలకలం

-ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి
-చెరువులో మృదేహాల గుర్తింపు..ముమ్మర దర్యాప్తు



కామారెడ్డి,తరంగాలు

పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ముగ్గురు సిబ్బంది అదృశ్యం కాగా ఇద్దరు చెరువులో విగతజీవులుగా కనిపించారు. ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత ఎస్సై మృతదేహం లభ్యమైంది. గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనే దానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు. అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్ఛాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

# కాశ్మీర్ లేకుండా భారత చిత్రపటం

-బెళగావి సదస్సులో కాంగ్రెస్ ఫ్లెక్సీ
-మండిపడ్డ బిజెపి నేతలు



బెంగళూరు,తరంగాలు

కాంగ్రెస్ మరో వివాదంలో ఇరుక్కుంది. ఇప్పటికే పార్లమెంట్ సమావేశాల్లో జార్జ్ సోరోస్‌తో సంబంధాలు, రాహుల్ గాంధీ ఎంపీలను తోసివేయడం వంటి అంశాలపై బీజేపీ ఆ పార్టీని కార్నర్ చేసింది. తాజాగా కాంగ్రెస్ 'భారతదేశ మ్యాపు'ని వక్రీకరించడం వివాదాస్పదంగా మారింది. జమ్మూ కాశ్మీర్ లేకుండా భారతదేశ మ్యాపుని పోస్టర్లుగా వేయడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. కర్ణాటక బెళగావిలో కాంగ్రెస్ అత్యున్నత సమావేశం సీడబ్ల్యూసీ మీటింగ్ జరుగుతోంది. మహాత్మా గాంధీ ఏఐసీసీ సమావేశానికి అధ్యక్షత వహించి శతాబ్ది గడవడంతో కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనికోసం కాంగ్రెస్ పోస్టర్లను, బ్యానర్లను ప్రదర్శించింది. వీటిలో జమ్మూ కాశ్మీర్ పూర్తిగా లేని భారతదేశ మ్యాపుని ఉంచారు. ఇప్పుడు ఇది వివాదంగా మారింది. బీజేపీ కర్ణాటక రాష్ట్ర విభాగం ఎక్స్ వేదికగా విమర్శలు చేసింది. 'కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగంగా చిత్రీకరించడం ద్వారా భారతదేశ సార్వభౌమాధికారాన్ని పూర్తిగా అగౌరవపరుస్తుంది' అని నిందించింది. ఇదంతా కేవలం తమ ఓటు బ్యాంకుని సంతోషపెట్టడానికే అని, ఇది సిగ్గుచేటని బీజేపీ పోస్ట్ చేసింది. బీజేపీ సీనియర్ నేత షెహజాద్ పూనావాలా ఈ వివాదంపై స్పందిస్తూ.. ఇది 'భారత్ టోడో', తుక్డే-తుక్డే' ఆలోచనల్ని నొక్కి చెబుతోందని అన్నారు.'రాహుల్ గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగం కావాలనుకునే ఇల్హాన్ ఒమర్‌తో సమావేశమవుతారు. సోనియా గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌కి ఇవ్వాలనే సంస్థకు సహ అధ్యక్షురాలు' అని పూనావాలా అన్నారు. పాక్ పాటలు పాడటం, పాకిస్తాన్‌కి జమ్మూ కాశ్మీర్‌ని అప్పగించడం కాంగ్రెస్ ఎజెండాగా ఉందని పూనావాలా దుయ్యబట్టారు. మరో బీజేపీ నేత అమిత్ మాల్వియా స్పందిస్తూ.. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల్లో భాగం, ఇది భారత ముస్లింలు పాకిస్తాన్‌కి మరింత విధేయులుగా ఉన్నారని సూచిస్తోందని, కాంగ్రెస్ కొత్త ముస్లింలీగ్ అని విమర్శించారు. బెళగావిలో కాంగ్రెస్ 'నవ సత్యాగ్రహ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరంభించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీ ఏర్పాటు చేసిన బ్యానర్‌ల కారణంగా దుమారం చెలరేగింది. అందులో భారత చిత్రపటాన్ని తప్పుగా చూపడమే అందుకు కారణం. దీంతో కాంగ్రెస్‌పై భాజపా విమర్శల బాణాలు ఎక్కుపెట్టింది. 'బ్యానర్‌లోని భారత చిత్రపటంలో జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు కనిపించకుండా పోయాయి. కశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగం చేసేలా చిత్రపటాన్ని వక్రీకరించింది. దీన్ని ప్రదర్శించడం భారత సార్వభౌమాధికార గౌరవానికి భంగం కలిగించడమే అవుతుంది. ఓట్ల బ్యాంకును పెంచుకునేందుకే ఇందతా చేస్తోంది. నిజంగా ఇది సిగ్గుచేటు..! తక్షణమే బ్యానర్లు తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి' అంటూ సీఎం సిద్ధరామయ్యను భాజపా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా డిమాండ్ చేసింది. 'గాంధేయ భారత్ పేరుతో కొందరు కాంగ్రెస్ వ్యక్తులు దేశ చిత్రపటాన్ని వక్రీకరించారు. స్వార్థం, బుజ్జగింపు రాజకీయాల కోసం

కాంగ్రెస్ ఎలాంటి పని చేయడానికైనా సిద్ధంగా ఉంటుందనడానికి ఈ బ్యానర్లే నిదర్శనం. భారత ఐక్యత, సమగ్రతను కాపాడతామంటూ ప్రమాణం చేసిన కాంగ్రెస్ నేతలు వాటిని ఉల్లంఘించడం ఆందోళనకరం. చిత్రపటంలో కొన్ని ప్రాంతాలను తొలగించేందుకు కారణం ఏంటి..? ఇది ఆ పార్టీ కుట్రలో భాగమా..?' అని భాజపా నేత సుధాంశు త్రివేది ప్రశ్నించారు. దేశాన్ని అస్థిర పరిచేందుకు యూఎస్ పెట్టుబడిదారు జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్ చేతులు కలిపిందని తీవ్ర ఆరోపణలు చేశారు.

# మనమంతా కలసి పనిచేద్దాం రండి..

(మొదటి తరువాయి)

చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు. 'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్ని ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి.

# మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత

(మొదటి తరువాయి)

గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు. మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహారావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పనిచేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. పార్లమెంటులో పెద్ద నోట్ల రద్దును మన్మోహన్ సింగ్ వ్యతిరేకించారు. దీన్ని 'వ్యవస్థీకృత దోపిడీ మరియు చట్టబద్ధమైన దోపిడీ'గా మన్మోహన్ అభివర్ణించారు. మన్మోహన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా, సిఎంరేవంత్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన దేశానికి సేసిన సేవలను కొనియాడారు.

# నో బెనిఫిట్ షోస్

(మొదటి తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డితో సినీ నిర్మాతలు, దర్శకులు, ముఖ్యులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు సమక్షలో జరిగిన ఈ సమావేశంలో సీఎం క్లారిటీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెబుతూనే.. ఇకపై బౌన్సర్ల విషయంలోనూ కఠినంగా ఉంటామని సీఎం తెలిపారు. సంధ్య థియేరట్ లో చోటు చేసుకున్న ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లే తమ ప్రబుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుందని చెప్పారు. ఇకప ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా, మహిళా భద్రతపై క్యాంపెయిన్ చేయాలని సూచించారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో వ్యవహరించాలని సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని సినీ పరిశ్రమ ప్రమోట్ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కె ఎల్ నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ – అనుపమ, గోపీ ఆచంట, సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ భూషణ్ ఉన్నారు. దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేంద్రప్రసాద్‌తోపాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు.

# గ్రూప్-1 భర్తీకి తొలగిన అడ్డంకులు

(మొదటి తరువాయి)

కావడంతో ప్రభుత్వం గత ఫిబ్రవరిలో మరో నోటిఫికేషన్‌ను వెలువరించింది. ఈ మేరకు జీవో 29ని జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుదీర్ఘ వాదనల తర్వాత హైకోర్టు ఈ నెల 17 తీర్పును రిజర్వు చేసింది. గురువారం జస్టిస్ సుజరుపాల్, జస్టిస్ రాధారాణిలతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. గత ఫిబ్రవరిలో నోటిఫికేషన్ అయ్యాక వెంటనే పిటిషనర్లు కోర్టుకు ఎందుకు రాలేదని ప్రశ్నించింది. పిటిషన్లు వేయడంతో సుదీర్ఘ జాప్యం జరిగిందని చెప్పింది. దీనికి తగిన కారణాలు కూడా చెప్పలేదంది. సమాచార హక్కు చట్టం కింద జీవో 29 గురించి వివరాలను సేకరించే ప్రయత్నం పిటిషనర్లు చేయలేదని తప్పుపట్టింది. అందుకే పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు చెప్పింది. రిజర్వేషన్లకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ 2018లో జారీ చేసిన జీవో 10, 2019లో జారీ చేసిన జీవో 96తోపాటు ఈ ఏడాది జారీ చేసిన జీవో 29ను వ్యతిరేకిస్తూ నల్లగొండకు చెందిన అభ్యర్థులు, ఇతరులు వేసిన పిటిషన్లను కొట్టివేస్తూ డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. తొలి నోటిఫికేషన్ రూల్స్ ప్రకారం సమాంతర రిజర్వేషన్‌లు అమలు చేయాలని పిటిషనర్లు కోరారు. 1:50 నిష్పత్తిలో ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు పిలవాలన్నారు. 2022 నోటిఫికేషన్‌లో 503 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా, ప్రస్తుతం 563 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. రిజర్వేషన్ల కేటగిరీ అభ్యర్థులకు మంచి మార్కులు వస్తే అన్ రిజర్వుడు కేటగిరీగా పరిగణించడం వల్ల దివ్యాంగులకు, మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై ప్రభుత్వ ప్లీడర్ వాది స్తూ, నిబంధనలు సవరించడం వల్ల పిటిషనర్లకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. రిజర్వేషన్ కేటగిరీకి చెందిన వారికి మెరిట్ జాబితాలో ఎంపిక కాని పక్షంలో వారిని రిజర్వుడు కేటగిరీలో పరిగణనలోకి తీసుకుంటా మన్నారు.

# చలితో ఉత్తరాది గజగజ

(మొదటి తరువాయి)

దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని–చక్రతా–ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్–కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది.

# సినిమా వాళ్ళను బెదరించే ప్రయత్నం

(మొదటి తరువాయి)

సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం.

# మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

(మొదటి తరువాయి)

2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 72 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని తెలిపారు. ఆ నియోజకవర్గాల్లో 102 స్థానాలను బీజేపీ గెలుచుకుందని వెల్లడించారు. ఓటర్ల జాబితాలో మార్పులు కారణంగానే బీజేపీ ఎన్ని స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఫలితాల వెనుక సీఈసీ పాత్ర అనుమానాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ప్రతినిధి బృందం.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలను, ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరగడాన్ని ఎత్తి చూపించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత 47 లక్షల మంది ఓటర్లు కొత్తగా చేరారని చేపించింది. అయితే కాంగ్రెస్ ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. కేవలం 2 శాతం మందే కొత్తగా చేరారని తెలిపింది. కొత్త ఓటర్లంతా 18–19 వయసు వారని పేర్కొంది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలే గెలుచుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) (ఓజీనిపనీతజీని ఘాతినిణర) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో దిల్లీ ఎయిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎయిమ్స్ వద్ద భద్రతను పెంచారు. ప్రస్తుతం మన్మోహన్ సింగ్‌ను అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.

# ఇండియాలో కూటమి భగ్గుమన్న విభేదాలు

(మొదటి తరువాయి)

మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు.

## సంపాదకీయం

# దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి !

కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడిలను బలోపేతం చేయడంతో పాటు నిజాయితీగా పనిచేసే సంస్థలుగా తీర్చిదిద్దాల్సి ఉంది. మెరికలైన అధికారులను వీటికి కేటాయించాలి. ఎలాంటి కేసునైనా ఛేదించి ఫలితం చూపేలా తయారు చేయాలి. దేశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిం చాల్సి అవసరం ఉంది. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఇడి, సిబిఐలు అంటే భయం లేకుండా పోయాయి. వీటి సమర్థతపై ఉన్న అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగి స్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చూ..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇకపోతే ఢిల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చున్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢిల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బిఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.

# కులీనుల గుప్పెట్లో అమెరికా!




విచిత్రం ఏంటంటే రాజకీయ నాయకులు, మీడియా రష్యా గురించి గానీ, పుతిన్ గురించి గానీ మాట్లాడాల్సి వచ్చినప్పుడు 'కులీన పరిపాలన' అన్న పదం తరచూ వాడుతుంటారు. పుతిన్ హయాంలో కులీనులు మహా శక్తివంతంగా ఎలా తయ్యారో కూడా వివరిస్తుంటారు. కానీ అమెరికాలోను, ఇతర దేశాల్లోను జరుగుతున్న వ్యవహారాలను ఉదహరించేటపుడు ఇదే 'కులీన పరిపాలన' అన్న పదం మనకు చాలా అరుదుగా వినబడుతుంటుంది. నిజానికి 'కులీన పరిపాలన' అనేది ప్రపంచవ్యాప్త నైజంగా చలామణి అవుతున్నది. దీని ప్రధాన స్థావరం అమెరికానే. వాస్తవం ఇదే. కానీ ఈ నిజాన్ని ఇక్కడ మాట్లాడడానికి ఎవరూ ఇచ్చగించరు. అతి కొద్ది మంది శత కోటీశ్వరులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో సింహ భాగాన్ని స్వంతం చేసుకుని నియంత్రిస్తున్నారు. ఈ మాటకు తిరుగులేదు. అంతే కాదు! వాళ్లే ఇవాళ అవినీతికర ప్రచార ఆర్థిక వ్యవస్థ ద్వారా అమెరికన్ ప్రభుత్వాన్ని స్వంతం చేసుకుని, నియంత్రిస్తున్నారు. 2020వ సంవత్సరం నుండి లెక్క తీస్తే ప్రపంచంలో 50 కోట్ల మంది ప్రజానీకం పేదరికంలోకి జారిపోతే, కేవలం ఐదుగురు అతి సంపన్నులు గంటకు 14 మిలియన్ డాలర్ల సంపాదనతో తమ సంపదను, రెట్టింపు చేసుకున్నారు. ప్రపంచంలో అత్యంత సంపన్న శ్రేణిలో ముందు వరుసలో ఉన్న ఎలన్ మస్క్ ఎన్నికల రోజు నుండి ఈ రోజు వరకు 120 బిలియన్ డాలర్ల ఆదాయం గడించాడు. 120 బిలియన్ డాలర్లు. అర్థమవుతుందా! ఆ తరువాత వరుసలో ఉన్న జెఫ్ బెజోస్ (అమెజాన్) గత నెలలో 67 బిలియన్ డాలర్లు పోగేసుకున్నాడు. మార్క్ జుకర్‌బర్గ్ (మెటా–ఫేస్‌బుక్, వాట్సప్ అధిపతి) ఈ ఏడాది 90 బిలియన్ డాలర్ల సంపద పోగేసుకున్నాడు. అంటే ప్రపంచంలోనే అత్యంత సంపన్నులైన శత కోటీశ్వరులు అనూహ్యమైన స్థాయిలో సంపద పోగేసుకుంటున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంపన్నులలో పైశ్రేణి 1 శాతం మంది ఒక్క దశాబ్ద కాలంలో 42 ట్రిలియన్ డాలర్ల సంపదను కైవశం చేసుకున్నారు. ఇదే దశాబ్ద కాలంలో 50 శాతం మంది అట్టడుగు స్థాయి ప్రజానీకం జీవన ప్రమాణాలు ఏ మాత్రం మెరుగు పడలేదు. ఇంకా స్పష్టంగా చెప్పుకోవాలంటే ఈ భూమి మీద ఉన్న 95 శాతం జనాభా సంపద కన్నా 1 శాతం ప్రపంచ కుబేరుల సంపద హెచ్చుగా ఉన్నది. పన్ను రహిత స్వర్గధామాలుగా పిలవబడే కేమాన్ దీవులలో ఈ ప్రపంచ కుబేరులు 32 ట్రిలియన్ డాలర్లు దాచిపెట్టుకున్నారు. అంటే ప్రభుత్వాలకు చెల్లిరచాల్సిన పన్నులు ఎగవేశారన్నమాట. ప్రభుత్వమేమో నిధుల కొరతతో సతమతం అవుతుంటుంది. వీళ్లు మాత్రం ఎగవేసిన పన్నులను బొక్కసాలలో దాచిపెట్టుకుంటూ వుంటారు. వీళ్లు తమ సంపదను కాపాడుకోడానికి పలుకుబడిని' కొనుగోలు చేస్తారు. మరీ ముఖ్యంగా ఎన్నికలను కూడా. అమెరికాలో అపర కుబేరుల సంఖ్య మొత్తం జనాభాలో 0.0005 శాతం. వాస్తవానికి వీళు లెక్కలోకి రారు. కాని వీళ్లు 2024 అధ్యక్ష ఎన్నికల వ్యయంలో 18 శాతం ఖర్చు భరించారు. వాళ్లు ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది ఈ ఎన్నికలను కొనుగోలు చెయ్యడానికే. ఈ సారి అధ్యక్ష ఎన్నికలలో 150 బిలియనీర్ కుటుంబాలు 2 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాయి. ఎలన్ మస్క్ ఒక్కడే డొనాల్డ్ ట్రంప్‌కి దన్నుగా 277 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాడు. 'ఒక్కడే 277 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాడా?' అని ఆశ్చర్యపడకండి. అది అతని పెట్టుబడి. అందుకు తగిన ప్రతిఫలంగా కాంట్రాక్టులు దక్కించుకున్నాడు (ప్రభుత్వంలో పదవి కూడా). ఆయుధ తయారీ పరిశ్రమాధిపతులు ఈ ఎన్నికలలో 38 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. ఇందుకుగాను రక్షణ వ్యయానికి కేటాయించే బిలియన్ల కొద్దీ డాలర్లలో తమ వాటా సంపాదించుకుంటారు. అవినీతి మార్గాల్లో ఎంత ప్రజాధనం దుబారా అవుతోందో గమనించండి. ఎరుపాక్ (ఎ.ఐ.పి.ఎ.సి) సంస్థ ఇజ్రాయిల్, నెతన్యాహు పచ్చి మితవాద విధానాల పట్ల, గాజా హత్యాకాండ పట్ల విమర్శనాత్మకంగా వ్యవహరించిన సెనెటర్‌ను ఓడించడానికి 100 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఇప్పుడు అమెరికాలో నడుస్తున్నది ప్రజాస్వామ్యం కాదని అర్థం చేసుకోవడానికి మీకు రాజకీయ అర్థశాస్త్రంలో పి.హెచ్.డి పట్టా ఉండాల్సిన అవసరం లేదు. ఇది ఒక వ్యక్తి, ఒక ఓటు స్వామ్యం కాదు. ఓ గుప్పెడు మంది మన భవిష్యత్తును నిర్ణయిస్తున్నారు. దీనినే 'కులీన పరిపాలన' అంటాం. ఈ కులీన శక్తులే అమెరికాలోనూ, ప్రపంచంలోని ఇతర దేశాల్లోనూ రాజ్యం చేస్తున్నాయి. ఈ కులీన శక్తులే పర్యావరణం, పేదరిక నిర్మూలన, కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాల్లో మెరుగుదల వంటి అన్ని అంశాలలో ప్రభుత్వ విధానాలను శాసిస్తాయి. రాబోయే కొద్ది నెలల్లో ఈ కులీన శక్తులు మన రోజువారీ జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించబోతున్నాయి? ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగవేసి అక్రమ సంపదను ఎలా దోచుకని దాచుకుంటున్నాయి. ట్రంప్ అధికార యంత్రాంగాన్ని ఏ విధంగా ప్రభావం చూపబోతున్నాయి? అనే అంశాలపై ప్రజానీకాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి. సమాజం పట్ల ఆపేక్ష ఉన్న వారంతా ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నా.

# చట్టం అందరికీ సమానమేనా?




భారత రాజ్యాంగం 3వ భాగంలోని ఆర్టికల్ 14 'చట్టం ముందు అందరూ సమానులే', 14 బి 'చట్టం అందరినీ సమానంగా రక్షిస్తుంది' అని స్పష్టంగా చెబుతుంది. ఆర్టికల్ 12 నుండి 35 వరకు పౌర హక్కుల గురించి చెబుతాయి. రాజ్యాంగంలో ఎన్ని మంచి అంశాలున్నా అవి యథాతథంగా అమలవుతాయన్న గ్యారంటీ లేదు. కారణం దాన్ని అమలు చేయాల్సింది అధికారంలో వున్న పార్టీల నేతలు. వారి ప్రయోజనాలను బట్టి అవి అమలవుతాయి. అందుకే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ "మన రాజ్యాంగం ఎంత మంచిదైనా దాన్ని అమలు చేసే పాలకులు మంచివారు కాకపోతే అది చెడ్డదవుతుంది. పాలకులు మంచి వారైతే రాజ్యాంగంలోని ఇబ్బందికర అంశాలు కూడా మంచిగా అమలయ్యే అవకాశం ఉంది. అందువల్ల ప్రజలు ఎలాంటి పాలకులను ఎన్నుకుంటారనే విజ్ఞతను బట్టి మన రాజ్యాంగం మంచి చెడ్డలు ఆధారపడి వుంటాయ"ని చెప్పారు. ఆయన చెప్పింది ఎంత అక్షర సత్యమో మనకు అనుభవం రుజువు చేస్తున్నది. హక్కుల కోసం, హామీల అమలు కోసం కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు చేసే ఆందోళనలను అణచివేసే పాలకులు మరోవైపు మాత్రం%ా%కోట్ల విలువైన సహజ సంపదను, ప్రభుత్వ ఆస్తులను కాజేస్తున్న, బ్యాంకులను లూటీ చేస్తున్న వారిని రక్షిస్తున్నారు. జైల్లో నిర్బంధించబడిన సంఘ సేవకుడు స్టాన్‌స్వామి చేతులు వణుకు తున్నాయి, నీటిని తాగలేకపోతున్నాను. స్ట్రా ఇవ్వమని కోరుకుంటే కనికరించని కోర్టు%ా%ఒక రాజకీయ నాయకుడికి జైల్లో దోమలు కుట్టకుండా చర్యలు తీసుకోవాలని చెప్పింది. అక్రమాలకు, అనైతిక చర్యలకు పాల్పడిన దేరా బాబాకు అర్జెంట్‌గా బెయిల్ ఇచ్చిన న్యాయస్థానం, తొంభై శాతం అంగవైకల్యంతో వున్న ప్రొఫెసర్ సాయిబాబాను పది సంవత్సరాలు నిర్బంధించింది. సుప్రీంకోర్టులో 82,640 కేసులు పెండింగ్‌లో ఉండగా అధికార పార్టీకి నిత్యం వంత పాడే జాతీయ టీవీ జర్నలిస్టు అర్ణబ్ గోస్వామికి బెయిల్ ఇవ్వడానికి, ప్రొఫెసర్ సాయిబాబా బెయిల్‌ను రద్దు చేయడానికి సెలవు రోజు పని చేసిందంటే చట్టం అందరికీ సమానమేనా అనే సందేహం కలుగక మానదు! కేంద్ర, రాష్ట్ర పాలకులు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, అదే రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని చెబుతూనే ఈ రకంగా వ్యవహరిస్తున్నందున చట్టం అందరికీ సమానమేనా! అనే సందేహం ఆలోచించే ప్రతిఒక్కరికీ పదేపదే వచ్చితీరుతుంది. 'పిచ్చిలో కూడా ఒక పద్ధతి ఉంటుంది. అణచివేత చట్టాలన్నీ న్యాయ వ్యవస్థపై అపనమ్మకాన్ని సూచిస్తున్నాయి. అనుమానం ఉన్న వారందరినీ శిక్షించాలనే ఆత్రుత పాలకుల్లో ఉంటుంది. ఇన్నేళ్ళ మీ పాలన తర్వాత కూడా ఈ చట్టాలు అవసరమని మీరు భావిస్తే మీ పాలన ఎంత దౌర్భాగ్యంగా ఉందో తెలిసిపోతుంది" 1936లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు సత్యమూర్తి అన్న మాటలు ఇవి. విదేశీ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా ఆనాడు మాట్లాడిన మాటలు ఈ నాటికీ వర్తిస్తున్నాయంటే పాలకులు మారారుకానీ వారి అణచివేత విధానాలు మారలేదన్నది స్పష్టం. పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించిన రాజ్యాంగం, పరాయి పాలన నాటి రాజద్రోహ చట్టాన్ని కూడా అమలు చేసే అవకాశం కల్పించింది. 1860లో థామస్ బాబింగ్టన్ మెకాలే రూపొందించిన ఈ ఐపిసి కి 1871లో చేసిన సవరణ ప్రకారం "చట్టం ద్వారా స్థాపించబడిన ప్రభుత్వం పట్ల అసంతృప్తి కూడా రాజద్రోహమే". ఈ సెక్షన్ కింద 1891లో బెంగాల్‌కు చెందిన పత్రికా సంపాదకుడు జోగేంద్ర చందర్ బోస్‌పై మొదటి రాజద్రోహ కేసు నమోదైంది. ఆ తర్వాత 1897, 1908లో బాలగంగాధర తిలక్, 1922లో మహాత్మా గాంధీ లాంటి జాతీయోద్యమ నాయకులను ఈ చట్టం పేరుతో సంవత్సరాలుగా నిర్బంధించారు. "కోట్ల మంది భారతీయుల హక్కుల కోసం రాజును ధిక్కరించడమే నేరమైతే, ఆ నేరాన్ని పదేపదే చేస్తాను" అని తిలక్ ప్రకటించాడు. ఈ చట్టానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమంలో అనేక ఉద్యమాలు జరిగాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళయినా ఈ రాజద్రోహ చట్టం ఇంకా అమలు అవుతూనే వుండడం పాలకుల స్వభావానికి నిదర్శనం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, కాశ్మీర్‌లలో జరుగుతున్న రైతాంగ పోరాటాలను కాంగ్రెసు నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం క్రూరంగా అణచివేసింది. కేరళలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడం, రైల్వే కార్మికుల, ఉద్యోగుల హక్కులను కాలరాయడం, చివరకు ఎమర్జెన్సీ విధించి దేశ పౌరుల హక్కులన్నింటినీ రాజ్యాంగం పేరుతోనే అణచివేయడం చూశాం. మన దేశ పాలకులు గ్రామీణ భూస్వాములు, పట్టణ పారిశ్రామికాధిపతుల పక్షాన నిలవాలని నిర్ణయించుకున్నందునే%ా% తమ హక్కులను అణచివేసిన ప్రతి సందర్భంలోనూ దేశ ప్రజలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు వాటిని కాపాడుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కునేందుకు పాలకులను ప్రతిఘటించారు. తగిన గుణపాఠం నేర్పారు.

# ప్రజా సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు

**-మంత్రి పొంగులేటి**

**-రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**

**-పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో పర్యటించిన మంత్రి పొంగులేటి ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం మంత్రి, ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పెనుబల్లి మండల కేంద్రంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 29 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పెనుబల్లి, కల్లూరు మండలాలకు చెందిన (105) మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు మొత్తం ఒక కోటి 5 లక్షల 12 వేల 180 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద ప్రజల కోసం ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు ఉపయోగపడే ఇతర పనులను సైతం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ సాకులు చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో కార్యక్రమాలఅమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని, రాష్ట్రంలోని 25 లక్షల పైగా రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ఇచ్చామని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రాంతంలో 25 లక్షల 30 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే ,గత ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించారని అన్నారు.మన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు.రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. పాలేరుతో సమానంగా సత్తుపల్లి నియోజకవర్గానికి ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. పేద రైతులకు ఉన్న భూమికి భరోసా కల్పించేందుకు భూభారతి- 2024 చట్టం తెచ్చుకున్నామని అన్నారు. రాబోయే రెండు, మూడు నెలల్లో భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.పెనుబల్లి లో మెయిన్ రోడ్ విస్తరణ, డ్రెయిన్ల నిర్మాణం సంబంధించి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. మీ సేవా కేంద్రం మంజూరు చేస్తానని, పెనుబల్లి ప్రెస్ క్లబ్ కోసం ప్రతిపాదనలు అందించాలని, పెనుబల్లి గ్రామపంచాయతీని నగర పంచాయతీగా అందరి ఆమోదంతో చేస్తామని అన్నారు.కార్యక్రమంలో ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు ఇల్లు అందించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే కోరిన విధంగా 33 ఊర్లకు కొంతమేర ఎంపీ నిధులతో, మరికొన్ని ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నిధులతో చేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ పేదల పక్షపాతిగా ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని అన్నారు. మన మండలానికి 105 కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరయ్యాయని, వీటి ద్వారా పేదలకు కోటి 5 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అనంతరం మంత్రి కల్లూరు మండలం పాయాపూర్ గ్రామంలో సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్లతో, తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ లో 2 కోట్లతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్, కల్లూరు ఆర్డీఓ రాజేందర్, తహసీల్దార్లు, పంచాయతీ రాజ్ ఈ. ఈ. రాంకోటి, డి.ఈ. రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కేసముద్రం, డిసెంబర్ 26, (తరంగాలు)** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బోనగిరి వీరయ్య మరియు జెనిగల చిన్నస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రాంత వాసి రాష్ట్ర నాయకులు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు నాడు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందని,కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ చేరికల కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు దయాకర్,తండ వెంకటేశ్వర్లు,మెట్టు రవీందర్,మద్ది శ్రీనివాస్, ఎటు రోజు సత్యనారాయణ, పందిరి రాజు,తండ రామయ్య,తిరుగుడు వీరస్వామి,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలో చోటు దాకించుకున్నా మిర్యాలగూడ నగరానికి చెందిన విద్యార్థి నాయకులు



**మిర్యాలగూడ ఆర్సీ డిసెంబర్ 26(తరంగాలు):** ఈ నెల 23 24 25 తేదీలలో సిద్దిపేట నగరంలో జరిగిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షులు డా. జానారెడ్డి నూతన కార్యవర్గంను ప్రకటించగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన గొట్టిపర్తి శివ ని రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో చోటు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు డా.జానారెడ్డి కి మరియు రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిలుపుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో మరియు విద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు.

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**-కేక్ కటింగ్,అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్**

**కేసముద్రం,డిసెంబర్ 26, (తరంగాలు)** కేసముద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వృద్ధులకు,మహిళలకు,పార్టీ అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసముద్రం మండలం వేం నరేందర్ రెడ్డి సొంత మండలం,మరియు గతంలో అభివృద్ధిలో వెనుకబడిన మండలం అవడం వల్ల నరేందర్ రెడ్డి కృషితో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా చేపడుతున్నారని అన్నారు.అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ మండలానికి డిగ్రీ కళాశాల,పాలిటెక్నిక్ కళాశాల,రోడ్ల మరమ్మత్తులు,నూతన రోడ్ల విస్తరణ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని,దానికి ప్రతి ఒక్కరు సహకరిస్తే అభివృద్ధి చర్యలు ముమ్మరంగా సాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,పీసీసీ సభ్యులు దస్రు నాయక్, బండారు దయాకర్, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,డైరెక్టర్స్ ఎండీ ఆయూబ్ ఖాన్,యాదగిరి, వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు సమ్మయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ బలు నాయక్, ఓలం రమేష్,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, పోలేపాక నాగరాజు, రావుల మురళి,రాంబాబు, తండా వెంకటేశ్వర్లు, నూకల వెంకటేశ్వర్లు,మెట్టు రవీందర్,మద్ది శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,ముల భులోక్ రెడ్డి, మిట్టగడుపుల యాకూబ్, వంకుడోత్ భీల్యే, గొల్లపెల్లి మహేందర్, రాజులపాటి ఉప్పలయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవాలు



**తరంగాలు మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 26** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు,మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం టౌన్ షిప్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యాలయం ముందు సిపిఐ జెండా ఆవిష్కరించిన ఏఐటియుసి గోలేటి బ్రాంచి ఉపాధ్యక్షులు భయ్యా మొగిలి,అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,కొండు బానేష్, మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించింది నాటి నుంచి నేటి వరకు నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని దున్నే వానికే భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది నీ ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని వారిని పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని త్యాగాలు పోరాటాలు చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ ఒక్కటే అన్నారు ఇది అజరామరమని దేశంలో పేదరికం ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా పోరాడుతునే ఉంటుందని దీనికోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ముఖ్యంగా ఈ దేశంలో అవినీతి పెరిగిపోయిందని దీనిని రూపుమాపాలంటే ఈ దేశంలో ఉన్న 30 శాతం యువత ముందుకు రావాలని కమ్యూనిస్టు పార్టీ చేరాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి సాలీగామ సంతోష్,మలిశెట్టి సత్యనారాయణ మండల సహాయ కార్యదర్శి, మాదారం టౌన్ కార్యదర్శి పట్టీ శంకర్,సముద్రాల ఆనంద్, గజ్జల వెంకన్న తదితరులు పాల్గొన్నారు,

# దుర్గామాత ఆలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 26 (తరంగాలు)** బీమారం లోని దుర్గామాత ఆలయంలో గురువారం మధ్యాహ్నం అయ్యప్ప స్వామి మహా మండల పడిపూజ ఘనంగా నిర్వహించారు. ప్రఖ్యాత గురు స్వామి శరత్ చంద్ర శర్మ, వీరస్వామి గౌడ్, ఆధ్వర్యంలో 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించి మండల మహా పదునేట్టంబాడి (మెట్ల పూజ )కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప.... శరణం శరణం అయ్యప్ప.... స్వామి శరణం అయ్యప్ప...అంటూ భీమారం మార్మోగింది.అనంతరం





ప్రసాద్ గురు స్వామి దంపతులు.. అయ్యప్పస్వాములకు మహా అన్నదానం నిర్వహించారు.ఈ మహా పడిపూజ మహోత్సవానికి పట్టణ నలుమూలల నుండి అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. గాయకుడు గోవర్ధన్,అయ్యప్ప స్వామి భజన పాటలు భక్తి గీతాలు అద్భుతంగా ఆలపించారు..ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, ధనుంజయ గౌడ్, కార్పొరేటర్ సోదా కిరణ్ స్వామి, పున్నం మురళి,నరసయ్య,బి. రమేష్ బాబు, సిద్ధు,నందన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పాల్వంచ పర్యటనను జయప్రదం చేయాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పాల్వంచ మండలంలోని ప్రభాత్ నగర్ (రెడ్డి గూడెం), పాండురంగాపురం గ్రామాల్లో పర్యటించనున్నారనీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు.పాల్వంచ మున్సిపాలిటీ అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ శ్రీనన్న ఈ పర్యటనలో ప్రభాత్ నగర్ లో ఒక కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవెల్ బ్రిడ్జి పనులను ప్రారంభిస్తారన్నారు. పాండురంగాపురం లో 10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారని, శ్రీనన్న అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పాల్గొని మంత్రి పర్యటనను జయప్రదం చేయవలసిందిగా కొత్వాల కోరారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ సామా జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్ రావు, పులి సత్యనారాయణ, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, భాషాబోయిన అశోక్, బండి నాగరాజు, మాలోత్ కోటి నాయక్,హెచ్. మధు, ఆవుల మధు, సందు ప్రభాకర్, సోమా వెంకటరెడ్డి, నిమ్మల మోహన్ రెడ్డి, చిట్యాల సుబ్బారెడ్డి, వాసుమల్ల వీరాస్వామి, కోడిపుంజులవాగు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# టూ టౌన్ స్టేషన్ తనిఖీ

**-డీఎస్పీ రాజశేఖర రాజు అభినందనలు**





**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 26(తరంగాలు):** మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు గురువారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా స్టేషన్ ఆవరణ, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ, పరిధిలో నేరాల నివారణ చర్యలు, కేసుల సత్వర పరిష్కార మార్గాలను సమీక్షించారు.పోలీస్ సిబ్బందికి బాధితులకు న్యాయం అందించడంలో వేగంగా స్పందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. స్టేషన్ ఆవరణలో హరితహారాన్ని ప్రోత్సహించేందుకు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ స్టేషన్ సిబ్బందితో కలిసి ఫోటోలకు పాల్గొన్నారు.టూ టౌన్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, ఎస్ఐలు బి. రాంబాబు, డి. హరీష్ రెడ్డి, మరియు సిబ్బంది నిర్వహించిన ఉత్తమ సేవలను డీఎస్పీ ప్రశంసించారు. అంతేకాకుండా స్టేషన్ లోని సాంకేతిక మరియు విధానాల ఆధునీకరణను ప్రోత్సహించాలని సూచనలు చేశారు.పోలీసు శాఖ కార్యాచరణలో మరింత పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యమని డీఎస్పీ పేర్కొన్నారు.

# ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ఎన్నిక



**కూకట్ పల్లి డిసెంబర్ 26 (తరంగాలు)** బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ఆకుల నరేందర్ ముదిరాజ్, పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ ఉన్నారు. మొదట ఈ ముగ్గురిలో ఎవరినైనా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కోసం ప్రయత్నాలు చేయగా ఎవరికీ సఖ్యత కుదరలేదు, చివరకు ఎన్నిక అనివార్యం అయింది. చివరకు పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ మీద పోటీ పడి ఆకుల నరేందర్ ముదిరాజ్ విజయం సాధించారు. వర్కిన్ ప్రెసిడెంట్ గా బాలింగ్ రాము ముదిరాజ్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా పి.రాజు, కోశాధికారిగా విజేందర్ కుమార్ నియమించబడ్డారు. మహిళా ముదిరాజ్ విభాగానికి అధ్యక్షురాలిగా కళకుంట్ల స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుట్ట తులసి, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని నియమింప బద్దారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ ల ఐక్యత సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి



**-తమ్మినేని వీరభద్రం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఆశా వర్కర్ల బస్సు జాతరకు ఖమ్మంలో తమ్మినేని సంఘీభావం తెలిపారు రు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయిస్తారని ఇతర సౌకర్య కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది హామీను అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాతాన్ని నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు ఖమ్మం నగరానికి బస్సు జాత చేరుకోవడం జరిగింది ఈ బస్సు జాతకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంఘీభావాన్ని ప్రకటించి మద్దతుగా పాల్గొనడం జరిగింది.పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శనగా మంచి కంటి భవనంకి చేరుకొని అక్కడ సభను నిర్వహించడం జరిగింది.ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది.ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు.ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్య శాఖా మంత్రి కి, రాష్ట్ర ఉన్నతాధికారులకు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం 2024 డిసెంబర్ 15-31 వరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్ జాతా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ బస్సు జాతకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతును తెలియజేస్తుందని సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు.ఆశాల హక్కులను కాలరాస్తున్న బిజెపి! లిపాలడుగు భాస్కర్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, యాత్ర రథసారథి ఆశా వర్కర్స్

**-యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి మాట్లాడుతూ**

దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పైన సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా 2013లో జరిగిన 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పిఎఫ్, ఎఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనైచ్యాం స్కీంను ప్రైవేటీకరణ చేయకూడదని తీర్మానం చేసింది. ఆ తర్వాత 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 10 సంవత్సరాలు దాటింది. కానీ 45వ ఐఎల్సి సిఫారసులు మాత్రం అమలు చేయలేదు. దీనివల్ల తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశాలు నష్టపోతున్నారు. కరోనా కాలంలో ఆశాల శ్రమను గుర్తించి డబ్ల్యుహెచ్ఎ గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశాల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు. పైగా ఎనెచ్యాం స్కీంకు బడ్జెట్ను తగ్గిస్తున్నది. 19 సంవత్సరాల నుండి పని చేస్తున్న ఆశాలకు అత్యంత దుర్మార్గంగా కేవలం రూ.3,000/- లు మాత్రమే పారితోషికాలు చెల్లిస్తున్నది. పారితోషికాల పద్ధతిని రద్దు చేసి పెరిగిన ధరలకనుగుణంగా ఆశాలకు కనీస వేతనం నిర్ణయించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇది నా బాధ్యత కాదని బాధ్యతారహితంగా వ్యవరిస్తున్నది. ఇప్పుడు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ను తెచ్చింది. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను మొత్తం కాలరాయాలని నిర్ణయం చేసిందను వారు విమర్శించారు.ఎన్హెచ్ఎమ్ స్కీంలో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు. రాత్రనక, పగలనకా నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆశాలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమే.ప్రతిరోజు ఉదయం నుండి రాత్రివరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషికాలు తగ్గించి రాస్తామని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారు. డెలివరీల సందర్భంగానైతే 2, 3 రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఆశాలు పడిగాపులు కాస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం ఆశాలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. ప్రతీ దాంట్లో 4, 5 కేసులుండాలని టార్గెట్స్ పెట్టి ఆశాలను ప్రభుత్వం టార్చర్ చేస్తున్నది. అశాస్త్రీయమైన పద్ధతిలో టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిస్తున్నారు. ఇంత చాకిరీ చేసినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలు అడుగుతున్న రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనాన్ని మాత్రం నిర్ణయం చేయలేదు. కేవలం రూ. 9,900/-లు పనిని బట్టి పారితోషికాలు మాత్రమే చెల్లిస్తున్నారు. అనేక సందర్భాలలో ఈ డబ్బులు కూడా అందరికీ సమానంగా రావడం లేదను వారు పేర్కొన్నారు. ఆశా వర్కర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హైదరాబాదులో అసెంబ్లీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు యాత్రకు మద్దతు ప్రకటిస్తూ పాల్గొనడం జరిగింది.సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.మంగమ్మ, కార్యదర్శి బి.అమల, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు పి.రమ్య, సిఐటియు జిల్లా నాయకులు వై విక్రమ్ తిరుమల చారి,సిహెచ్ విటల్, పెరుమాళ్ల పల్లి మోహన్ రావు,జిల్లా ఉపేందర్, మూదాం శ్రీను,శీలం నరసింహారావు,చంద్రశేఖరు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రమణ, కమల, రాణి, రాధ,విజయ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలి

**-ఎన్ వి రాకేష్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నేత డిమాండ్**

**-మద్రిగూడెం లో రాస్తారోకో**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం-ఇల్లందు రోడ్డులో పాత లింగాల క్రాస్ రోడ్డు నుండి మద్రిగూడెం గ్రామ వరకు ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ ప్రభుత్వాన్ని ఆర్అండ్బీ అధికారులను డిమాండ్ చేశారు.కామేపల్లి మండల పరిధిలో ఉన్న ప్రధాన రహదారి రోడ్డుకు మరమ్మతులు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో గుంతల మయమైన మద్రిగూడెం ప్రాంతంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఖమ్మం-ఇల్లందు ప్రధాన రహదారి కామేపల్లి మండలంలో ఉన్న పండితపురం నుండి లింగాల మద్రిగూడెం తాళ్ల గూడెం కామేపల్లి క్రాస్ రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణం నరకంగా మారుతోందన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారన్నారు.రహదారి గుంతలతో మారడంతో ప్రతి రోజు వందలాదిగా నడిచే బస్సులు లారీలు ఆటోలు మొరాయిస్తూ మెకానిక్‌ల చుట్టూ తిరగాల్సివస్తోందన్నారు. ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు.పాత లింగాల క్రాస్ రోడ్ నుంచి మద్రిగూడెం గ్రామం ఊరు బయట వరకు మొత్తం ధ్వంసమై రాకపోకలకు అంతరాయ కలుగుతున్నా కనీసం తట్టెడు మట్టిపోసి బాగుచేసింది లేదన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయలేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండలం నాయకులు చల్ల రాజు స్థానికులు రాయల వెంకన్న రాయల నాగేశ్వరరావు యజ్ఞేష్ మహేష్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# మంత్రి తుమ్మల కృషితో డైట్‌కు మహార్ధశ






**8.62కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నేడు మంత్రి తుమ్మల శంకుస్థాపన**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని డైట్ కళాశాలకు మహార్ధశ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. రాష్ట్రంలోని రెండు కళాశాలలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెూదా లభించగా... అందులో ఖమ్మం నగరంలోని డైట్ కళాశాల ఒకటి. ఈ నేపథ్యంలో నిధులు తీసుకొచ్చి వాటిని అభివృద్ధి చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కంకణం కట్టుకున్నారనే చెప్పుకోవచ్చు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ఖమ్మంలో 1990-91 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది.దీని ప్రధాన ఉద్దేశం జిల్లా స్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించటం కోసం నెలకొల్పారు.అప్పుడు టిటిసి కోర్సు ఒక సంవత్సరం గా ఉండేది 150 సీట్లు ఉండేవి.ఈ సంస్థ అప్పటి నుండి ఉపాధ్యాయ శిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చి,నాణ్యమైన విద్యావ్యవస్థను స్థాపించేందుకు దోహదపడింది. 1991లో,టేకులపల్లి గ్రామంలో కొత్త భవనాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ భవనాలు,శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు, ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృద్ధి,విద్యా శిక్షణ, పరిశోధనలు మరియు ఆవిష్కరణలు అందించేందుకు ఉపయోగపడుతున్నాయి. 1990లో డైట్ గా నామకరణం జరిగింది.2000 సంవత్సరంలో డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్సు అంటే డి. ఈ.డి కోర్సు మొదలైంది. ఇది రెండు సంవత్సరాల కోర్సు దీనిలో సీట్లు 100 అంటే మొదటి సంవత్సరం 100 రెండో సంవత్సరంలో 100 మంది విద్యార్థి ఉపాధ్యాయులతో 200 మంది విద్యార్థి ఉపాధ్యాయులు ఈ కళాశాల యందు విద్యార్థి ఉపాధ్యాయులుగా శిక్షణ పొందుతూ ఉన్నారు.తరువాత జరిగిన మార్పులలో 2014-15 విద్యా సంవత్సరంలో డీఎడ్ కోర్సు డి ఈ ఎల్ ఎడ్ కోర్సుగా మారింది అంటే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుగా రూపొందింది. ఈ కోర్సు నందు కూడా మొదటి సంవత్సరం 100 సీట్లు రెండవ సంవత్సరం 100 సీట్లు ఉన్నాయి.వీటిలో 50 సీట్లు తెలుగు మీడియం 50 సీట్లు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కొరకు కేటాయించారు.ఈ కోర్సు అదే విధముగా కొనసాగుతూ ఉన్నది.ఈ భవనాలు విద్యా శిక్షణలో వృత్తి పూర్వ, వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే ఒక ముఖ్య కేంద్రంగా మారాయి.కొత్త కోర్సులతో కొంత ఉప్యాధి ప్రస్తుతం డైట్‌లో డిఈడీ కోర్సు మాత్రమే నిర్వహిస్తుండగా... ఇక నుంచి సీఈఓతో డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సు కూడా రానున్నది. దీని ఆధారంగా అంగన్‌వాడి పిల్లలకు,ఎల్‌కెజీ పిల్లలకు బోధించేందుకు అవసరమైన టీచర్లు సన్నద్ధమవుతుంటారు.వీటితో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు కూడా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వనున్నారు.దీ కల్పించనున్న సౌకర్యాలివే... డైట్ కళాశాల సీఈఓగా అభివృద్ధి చెందటంతో అదనపు తరగతి గదులు, లైబ్రరీ రూమ్-1, కంప్యూటర్ రూమ్-1, సెమినార్ హాల్, ల్యాబ్‌లు -2, స్పెషల్ ఎడ్యుకేషన్‌యూనిట్ -1, రీసెర్చ్ అండ్ ఎన్నివేషన్ సెంటర్-1,ప్రహారీగోడ,ప్రస్తుతం ఉన్న డైట్ కళాశాలకు మరమ్మత్తులు చేపట్టనున్నారు. అదే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉన్న వాటికి మరమ్మత్తులు చేపట్టనున్నారు. మంచినీరు సౌకర్యం, పార్కింగ్ సౌకర్యం, క్యాంటీన్ తదితర సౌకర్యాలు కల్పించనున్నారు.నేడు మంత్రి తుమ్మల కృషి జ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డైట్ కళాశాలకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ క్రమంలోనే

# శ్రామికుల పక్షాన నిలిచేది సీపీఐ మాత్రమే...

**-సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్**

**కేసముద్రం,డిసెంబర్ 26, (తరంగాలు)** పేదల పక్షాన నిలిసేది సీపీఐ.పార్టీనే నని చొప్పరి శేఖర్ అన్నారు.గురువారము నాడు స్థానిక ధర్మన్న భవన్ నందు సిపిఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు నల్ల మాస వీరస్వామి కేక్ కట్ చేసి, అనంతరం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ) పార్టీ 1925 డిసెంబర్ 26,వతేదీన కాన్పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడింది. స్వతంత్ర ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు బ్రిటిష్ వాడితో దేశానికి స్వతంత్రం కోసం పోరాడిన



పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నాటి నైజాంలకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ విముక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టు అని,అంతో మంది ప్రాణ ప్రాణ త్యాగాలతో ఈ దేశాన్ని నేటికీ కాపాడుకుంటూ వస్తుంది కేవలం కమ్యూనిస్టులేనని, ఈ దేశంలో శ్రామికులు ఉన్నంతకాలం, శ్రమ దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని, నిరంతరం ప్రజా ఉద్యమాల తోటి, తాడిత పీడిత జనాలను చైతన్యం చేస్తూ, ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు మంద భాస్కర్, కాసు సాయి చరణ్, కముటం ఉపేందర్,లక్ష్మినారాయణ,మడత నారాయణ, దాసరి సాయిలు, ఇమామ్ అలీ, చొప్పరి వెంకటయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల బ్యారక్ ను ప్రారంభించిన డీఎస్పీ






**నారాయణఖేడ్,డిసెంబర్ 26 (తరంగాలు)** సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ వెంకట్ రెడ్డి మహిళా కానిస్టేబుళ్ల కోసం గురువారం బ్యారక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా సిబ్బంది కూర్చోడానికి,అలసట తీర్చుకోవడానికి బ్యారక్ ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఇంతవరకు పోలీస్ స్టేషన్ లో మహిళా సిబ్బంది లేకపోవడం వల్ల మహిళా బ్యారక్ అవసరం లేదని, ప్రస్తుతం మహిళా కానిస్టేబుళ్ళు కొత్తగా రావడం వల్ల వారికోసం బ్యారక్ ను ఏర్పాటు చేశాము అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్సై వెంకట్ రెడ్డి,సిబ్బంది ఉన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవ వర్ధంతి

**-ఘనంగా వేడుకలు నిర్వహించిన శివరామ్ మిత్రమండలి**



**కూకట్ పల్లి డిసెంబర్ 26 (తరంగాలు)** సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవవర్ధంతి సందర్భంగా శివరామ్ మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో మయూరి లేఅవుట్ ఆశ్రయ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో అనాథ పిల్లల వృద్ధులకు శివరాం మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి. పండ్లు పంపిణీ కార్యక్రమం చిన్నపిల్లలకు పాలు పంపిణీ చేయటం జరిగినది.ఈ సందర్భంగా శివరామ్ మిత్రమండలి మిత్రబృందం మాట్లాడుతూ . మా మిత్రుడు సీనియర్ జర్నలిస్టు శివరామ్ అకాల మరణం పొంది మా మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని వారిని మేము చాలా మిస్ అవుతున్నామన్నారు. అన్నా అని పిలిస్తే నేనున్నానని మా వెంట నిలబడి మాకు సహాయ సహకారాలు అందిస్తూ..ఎపుడూ చిరునవ్వుతో మమ్మల్ని పలకరించే శివ ఈరోజు మా మధ్య లేకపోవడం మాకు చాలా బాధాకరంగా ఉందని ఇప్పటికి ఐదు సంవత్సరాలు అయినా వారు ఇంకా మా కళ్ళముందే ఉన్నట్లు అనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారుఎక్కడ ఉన్నా ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనసారా ప్రార్థిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటుపల్లి వేదిక్,శివరాం మిత్రమండలి అధ్యక్షుడు గుంటుపల్లి వంశీకృష్ణ,సోదరుడు శ్రీనివాస్,నేలపాటి కరుణాకర్,కోటపాటి రమేష్,సోమేపల్లి ఆదినారాయణ,మక్కెన వెంకట్రావు,అక్కినేని సుధాకర్, రాజాచౌదరి కాళపనేని, వెంకట్రావు కొమ్మినేని. తదితరులు వారు పాల్గొన్నారు.

# వరంగల్ లో భూ పోరాటం అంటేనే సాగర్.. సాగర్ అంటేనే పేద ప్రజల కోసం భూ పోరాటం...

**-పేద ప్రజల మనస్సును గెలిచి పేద ప్రజల నాయకుడుగా మళ్ళీ జక్కలొద్ది లో అడుగుపెట్టిన మాలోతు సాగర్...**





**వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 26 తరంగాలు** ప్రజా ఉద్యమ నాయకుడు మాలోత్ సాగర్ కు జక్కలొద్ది గుడిసెవాసులు గురువారం ఘన స్వాగతం పలుకుతూ. పూలు చల్లి, హారతులిచ్చి ఆహ్వానించారు. గత సంవత్సర కాలంగా మీకు దూరంగా ఉన్నామంటు ఆయనను హత్తుకొని కన్నీటి పర్యంతరం అయ్యారు.2022 సంవత్సరంలో సీపీఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్ ఆధ్వర్యంలో సుమారు ఐదు వేల మంది ఇళ్ల స్థలం లేని పేదలు జక్కలొద్దిలో భూ పోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకున్నారు. అనేక నిర్బంధాలు ఎదుర్కొని గుడిసెల్లోనే నివాసం ఉన్నారు. కాగ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో గత అధికార పార్టీ బీఆర్ఎస్ నేతలు గుడిసెవాసులను ప్రలోభపెట్టారు. దీంతో అక్కడి అంతర్గత కారణాల వలన సాగర్కు, గుడిసెవాసులకు దూరం పెరిగింది. దీంతో సుమారు సంవత్సరం నుంచి సాగర్ గుడిసెవాసులకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే గుడిసెలల్లో సమస్యలు పెరిగాయి. సాగర్తోనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించిన పేదలు గత రెండు నెలలుగా సాగర్ ఇంటి చుట్టు తిరుగుతున్నారు. నువ్వొస్తేనే మా సమస్యలు పరిష్కారం అవుతాయి. మా గుడిసెలు నిలబడుతాయని తమ బాధలను విన్నవించుకున్నారు. దీంతో సాగర్ స్పందించి అక్కడున్న స్థానిక నాయకులను, పేదలను సమన్వయ పరిచారు. వారి ఆహ్వానం మేరకు గురువారం జక్కలొద్ది గుడిసెవాసుల దగ్గరికి వెళ్లారు. ఆయన రాకతో గుడిసెవాసుల్లో ఆనందం వెల్లువిరిసింది. ఆయనను హత్తుకొని ఆనందం వ్యక్తం చేశారు. మా నాయకుడు మా కోరిక మేరకు మా దగ్గరికీ వచ్చారని సంబర పడ్డారు. తమ నాయకత్వంలోనే కొనసాగుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ, భూ మాఫియా, రౌడీ షీటర్ల నిర్బంధాలను ఎదుర్కొని ప్రాణాలకు సైతం తెగించి పోరాటం చేసి భూమిని సాధించామన్నారు. సుమారు మూడు వేల మంది పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న భూములను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పేదలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తాను నిత్యం ప్రజల కోసమే పనిచేస్తానన్నారు. అందరి సహకారంతో గుడిసె కేంద్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. పేదలు కొంత మంది మాటలు నమ్మి తప్పుడు పద్దతుల్లో వెళ్లవద్దని సూచించారు. తాను నిత్యం పేదల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీ ఓదెలు రామసందీప్ ఎం ప్రత్యూష ఎం జ్యోతి, కాలనీ నాయకులు కోరి వెంకన్న శ్యామ్ భరత్ అనిల్ యాకన్నా సంపత్ కళ స్వప్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# ఖేడ్ లో ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ వేడుకలు



**నారాయణఖేడ్,డిసెంబర్ 26 (తరంగాలు)**
సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తయినా సందర్భంగా జాతీయ కమిటీ పిలుపు మేరకు గురువారం నారాయణఖేడ్ లోని అంబెడ్కర్ చౌక్ వద్ద ఖేడ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించింది అన్నారు.నాటి నుంచి నేటి వరకు నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ పాత్ర ఎనలేనిది అన్నారు.దున్నే వాడిదే భూమి అంటూ రైతాంగ సాయుధ పోరాటం నడిపి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అన్నారు.ఎందరో కమ్యూనిస్టు యోధులు పార్టీ కోసం,ప్రజల కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారన్నారు. భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరీ విముక్తి కోసం ప్రాణాలను సైతం ఫనంగా పెట్టి ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేసిన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ ది అన్నారు.దేశంలో పెట్టుదారి వ్యవస్థ,శ్రమ దోపిడీ ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దత్తురెడ్డి, చిరంజీవి,ఉప్పల అశోక్,సతీష్,ప్రేమ్ కుమార్,బాలయ్య, లక్ష్మయ్య,తోపుడు బళ్ళ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోహన్ రంగా వర్ధంతి వేడుకలు



**కూకట్ పల్లి డిసెంబర్ 26 (తరంగాలు)**
కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఆయన విగ్రహానికి బుధవారం రాత్రి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వరరావు ,శివ చౌదరి, బచ్చు మల్లి, కాపు సంఘ ప్రెసిడెంట్ భరత్ , ఎల్ రాజా, రంగమోహన్,గంధం సోదరులు,కాపు సంఘ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, ఏఎంసి డైరెక్టర్ ఫణీంద్ర కుమార్ , నలినీకాంత్ రంగా అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి

-ఎమెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26 (తరంగాలు)**
మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా వివిధ శుభకార్యాలు హాజరు కావాలని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు పలు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా





-వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని
-అట్టహాసంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ స్పోర్ట్స్ మీట్ 2024 ముగింపు కార్యక్రమం
-ప్రెస్ క్లబ్ లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 26 (తరంగాలు)**
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని నిరంతరం అందరికీ అందుబాటులో ఉండి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ 2024 ముగింపు కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరయ్యారు.అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...జర్నలిస్టులు సమాజ అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా సమాజంలో జరుగుతున్న లోటుపాట్లను సరిదిద్దేందుకు నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అన్ని రంగాలతో పాటుగా మీడియాలో కూడా ఒక్కోసారి వింత పోకడలు చూస్తున్నామని...అలాంటి వాటిని సరిదిద్దుకుంటూ ముందుకెళ్లడమే ప్రస్తుతం మన ముందున్న కర్తవ్యం అన్నారు. తాను 30 ఏళ్లుగా రాజకీయాల్లో రాణిస్తున్నానంటే అందుకు జర్నలిస్టుల సహకారం సంపూర్ణంగా ఉండటమే కారణమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.మరో అతిథి ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. తాను మేయర్ గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రకాష్ రెడ్డి పేటలో ఇందిరమ్మ కాలనీ పేరిట ఒక కాలనీని ఏర్పాటు చేసి అందులో ఆ రోజుకు వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులందరికీ బీపీఎల్ కింద ఇంటి స్థలాన్ని అందించామని తెలిపారు.అందులో ఇప్పుడు చాలామంది ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారని.. అది చూసి చాలా సంతోషిస్తున్నానని చెప్పారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ అభివృద్ధి పనులు కొనసాగుతూనే ఉంటాయని.. క్లబ్బు ప్రహరీ గోడకు 10 లక్షల రూపాయలు కేటాయించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలియజేశారు. కాజీపేట మీడియా పాయింటుకు సొంత భవన నిర్మాణం కోసం 500 గజాల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి సాయం అందించాలని కోరారు.జర్నలిస్టుల చిరకాల కోరిక సొంతింటి స్థలం అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే నాయినికి విజ్ఞప్తి చేశారు.ప్రెస్ క్లబ్ కు బొడ్రాయి లాంటివాడని.. తమకు ఏ సమస్య వచ్చినా ఎంఎల్ఏ తలుపు తడదామని ఈ సందర్భంగా చెప్పారు.జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం కోసం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా అధ్యక్షులు వేముల నాగరాజు గుర్తు చేశారు.స్పోర్ట్స్ మీట్ లో భాగంగా విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు హైలెట్‌గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్లు అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, టియుడబ్ల్యూజె (H143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ.ఆర్.లెనిన్, TWJF రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, టియుడబ్ల్యూజె(iju) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి,కార్యదర్శి తోట సుధాకర్,వరంగల్ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు మెండ్ రవీందర్, కార్యదర్శి ఉమేందర్, ఐజేయు యూనియన్ రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి.వి. మదన్ మోహన్,పిన్నా శివకుమార్,గడ్డం కేశవమూర్తి,ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను,కోడిపెల్లి దుర్గాప్రసాద్ రావు,అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్,సహాయ కార్యదర్శిలు సంపేట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్,పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు దొమ్మటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎం.డి.నయీం పాషా, కమటం వేణుగోపాల్, గుండెబోయిన దిలీప్ కుమార్,కందుకూరి సంజీవ్,డాక్టర్ నన్నపనేని భరత్ కుమార్, మంచాల రాజు, బాలవారి విజయ్ రాజ్,సీనియర్ జర్నలిస్టులు సంగోజు రవి,కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్,గుంటి విద్యాసాగర్, ముగ్ధం, కొండం రవీందర్ రెడ్డి,మ్యాడం రజినీకుమార్, పొగాకుల అశోక్, పెద్దీష్, కృష్ణమోహన్, ప్రశాంత్, వెంకటరత్నం,రంజిత్,డెస్క్ జర్నలిస్ట్ నేతలు వర్దెల్లి లింగయ్య, సోమనర్సయ్య, మైదం సుధాకర్, జర్నలిస్టులు చెరుకు వేణుప్రసాద్, పబ్బు సతీష్, వేణు, తిరుపతి,తోట తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప 2 చిత్ర దర్శకుడు,నిర్మాతలు, సినిమా హీరోపై తక్షణం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

-సీనియర్ జర్నలిస్టు,ప్రభుత్వ విశిష్ట పురస్కార అవార్డు గ్రహీత గడ్డం కేశవమూర్తి



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 26 (తరంగాలు)**
నేరప్రవృత్తిని ప్రోత్సహించడంతోపాటు,పోలీస్, రాజకీయ వ్యవస్థను పూర్తిగా కించపరిచే విధంగా నిర్మించిన పుష్ప 2 చిత్ర దర్శకుడు,నిర్మాతలు, సినిమా హీరోపై తక్షణం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు.మైత్రి మూవీ మేకర్స్ సారధ్యంలో దర్శకుడు సుకుమార్ నిర్మించిన పుష్ప 2 చిత్రం పూర్తిగా నేర ప్రవృత్తిని పెంచి పోషించే విధంగా ఉన్నదని, సమాజహితం కోరుతూ సామాజిక అంశాలను తీసుకుని ఈ సినిమా నిర్మించలేదని, అంతా మోసపు సన్నివేశాలే ఇందులో ఉన్నాయని హనుమకొండ సిఐ సతీష్ కు సీనియర్ జర్నలిస్టు, ప్రభుత్వ విశిష్ట పురస్కార అవార్డు గ్రహీత గడ్డం కేశవమూర్తి ఫిర్యాదు చేశారు.సినిమాలో ఒక స్మగ్లర్ వ్యవస్థను శాసించినట్లుగా ఉన్నదని,ఈ సినిమాలో ఆ కలప స్మగ్లర్ ను హీరోగా చూపారని, నేరాలు,ఘోరాలను నియంత్రిస్తూ శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న పోలీస్ వ్యవస్థను ఇందులో విలన్ గా చూపించారని పేర్కొన్నారు.అలాగే ముఖ్యమంత్రి పదవిని డబ్బులతో కొనవచ్చునని.. ఎమ్మెల్యేలందరిని లంచావతారులుగా చిత్రీకరించారని,ఒక స్మగ్లర్ తలుచుకుంటే ప్రజాప్రతినిధులంతా అతని కాళ్ల వద్ద మోకరిల్లుతారనే చందంగా ప్రజాస్వామ్య వ్యవస్థను ఇందులో కించపరిచారని పేర్కొన్నారు.బాధ్యతాయుత స్థాయిలో నిక్కచ్చితంగా ఉండే ఓ పోలీస్ అధికారిని అవహేళన చేశారని,మన సంప్రాదాయాలు,ఆచారాలు మంటకలిపే విధంగా కథానాయికతోపాటు,ఐటెం సాంగ్ ను,డ్యాన్స్ చేసిన నటిని పూర్తి సెక్సీగా తెరపై చూపారని, ఆర్ద్రత, కళాత్మకత కలగలిపిన దృశ్యకావ్యాలు ఇందులో లేవని, ఆద్యంతం ఫైటింగ్ లు,అశ్లీలత తప్ప సామాజిక విషయాలేవి తెరపైన చూపలేదని అందులో పేర్కొన్నారు.సినిమా సందేశాత్మకంగా, సమాజాన్ని సన్మార్గంలో నడిపించేలా లేదని, సామాజిక స్పృహ గురించి పేర్కొనలేదని,ఒక స్మగ్లర్ పోలీస్ అధికారి బట్టలు ఇప్పి నిలబెట్టడం.. వాహనాన్ని డీ కొట్టి అతను నీటిలో పడిపోయి ఉంటే అందులో సినిమా హీరో అర్జున్ మూత్రం పోయడం దారుణంగా ఉన్నదన్నారు.స్మగ్లర్ ను హీరో చేసి పోలీసులను విలన్ గా చూపారని,2024 డిసెంబర్ 4న హైదరాబాద్ చిక్కడపెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంధ్య థియేటర్లో ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళా చనిపోగా,ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్న ఘటనపై రాష్ట్ర పోలీస్ యంత్రాంగం చక్కగా స్పందించిందని,ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 18 మంది మీద కేసులు నమోదు చేసి సినిమా హీరో అల్లు అర్జున్ను 11వ నిందితుడిగా చేర్చడం సంతోషదాయకమేనని,ఈ విషయంలో రాష్ట్ర పోలీస్ శాఖ చర్యలు బేష్ ఉన్నాయని తెలిపారు.మొత్తానికి సినిమాలు సమాజాన్ని సన్మార్గంలో నడిపించేలా ఉండాలని మంచి సందేశంతో చిత్రాలు నిర్మించాలని, కానీ,మొత్తం నేరాలు...ఘోరాలతోపాటు, నేరప్రవృత్తిని ప్రోత్సహించే విధంగా పుష్ప2 సినిమా తీసిన దర్శకుడు సుకుమార్,నిర్మాతలు మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు యెలమంచిలి రవిశంకర్,యేర్నేని నవీన్, ఎగ్జిక్యూటీవ్ నిర్మాత బండ్రెడ్డి అశోక్,సినిమా హీరో అల్లు అర్జున్ పై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు అందులో పేర్కొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26 (తరంగాలు)**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి రాజీవ్ గృహకల్ప లోని మౌలిక వసతుల కల్పనను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రాజీవ్ గృహకల్ప సముదాయాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ఇందులో భాగంగానే గత మూడు రోజుల క్రితం డి.పోచంపల్లి రాజీవ్ గృహకల్పకు బస్సు సౌకర్యం ఏర్పాటుతోపాటు మౌలిక వసతులను పూర్తి చేస్తామని తెలియజేశారు. త్వరలోనే బాచుపల్లి రాజీవ్ గృహకల్ప లోని మౌలిక వసతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు





**సంగారెడ్డి,26డిసెంబర్, తరంగాలు :** జహీరాబాద్ లోని ఎస్వీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన తాటికొండ శ్రీధర్ నాగలక్ష్మి వివాహ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లె లోకేష్, మైనారిటీ నాయకులు చోటు ఖాన్,నజీర్,ఆసిఫ్ ఖాన్, అడ్డు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు దుబ్బాక సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.



**దుబ్బాక,డిసెంబర్ 26 (తరంగాలు)**
నేటి సమాజంలో గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలై వారి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ప్రమాదక ద్రవ్యాలను ఎవరైనా విక్రయించిన.రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు గురువారం దుబ్బాక పట్టణంతో పాటు అబ్సిపూర్ గ్రామంలోని పలు పాన్ షాపులు కిరాణా దుకాణాల్లో మాదక ద్రవ్యాల నివారనే లక్ష్యంగా గాడ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవైనా దుకాణాలలో గాని. పాన్ షాపుల్లో గాని డ్రగ్స్.గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే.పోలీసులకు సమాచారం అందించాలని, వారు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ప్రస్తుత సమాజంలో గంజాయి, డ్రగ్స్ వంటి ప్రమాదకద్రవ్యాలను తరిమికొట్టాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సమాజంలో నేటి యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత రంగాల్లో స్థిరపడాలని కోరారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వీట్లలో స్క్రబ్బర్ తీగల కలకలం నిర్లక్ష్యంగా స్వీట్స్ విక్రయిస్తున్న ఢిల్లీ వాలా స్వీట్ హోం



**కామారెడ్డి డిసెంబర్ 26 (తరంగాలు)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఢిల్లీవాలా స్వీట్ హోంలో డిషెస్ క్లీన్ చేసే స్క్రబ్బర్ తీగలు కనిపించాయి. పట్టణానికి చెందిన రాజ్ కుమార్ అనే వ్యక్తి అరకిలో ఖాజు కట్లీ స్వీట్ తీసుకుని ఇంటికి వెళ్లి చూడగా..స్వీట్లో స్క్రబ్బర్ తీగలు బయటపడ్డాయి. పిల్లలు చూసుకోకుండా తిని ఉంటే పరిస్థితి ఏమిటని వాపోయాడు. నిర్లక్ష్యంగా స్వీట్స్ విక్రయిస్తున్న ఢిల్లీ వాలా స్వీట్ హోంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పట్టణంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టడం లేదని చాలాసార్లు బేకరీలో, స్వీట్ షాపుల్లో స్వీట్లు కుళ్ళిపోతున్న పట్టించుకోవడంలేదని, స్వీట్ హోమ్ యజమానులు ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్నారని ఫుడ్ ఇన్స్పెక్టర్ శిరీష కు ఫిర్యాదు చేస్తే..నామమాత్రంగా తనిఖీలు చేసి రిపోర్టర్ రావడానికి చాలా టైం పడుతుందని చేతులు దులుపుకుంటున్నారన్నారు. పట్టణంలో ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతున్న తనిఖీలు చేయకపోవడం ద్వారానే ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి స్వీట్స్ షాపులను,బేకరీలను వెంటనే మూసివేయాలని షాపులను తనిఖీ చేయడంలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.

## కేవలం కిషన్ ముదిరాజ్ 64 వ వర్ధంతి..



**మెదక్,డిసెంబర్ 26 (తరంగాలు)**
కామ్రేడ్ కేబుల్ కిషన్ 64 వ వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణ ముదిరాజ్ సంఘస్తుల ఆధ్వర్యంలో రామాలయం గుడి వద్ద ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బండ నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కేవల్ కిషన్ ముదిరాజ్ పేద ప్రజలకు తన సొంత భూమిని ఇచ్చిన ఘనత ఆయన ముదిరాజ్ సంఘంలో పుట్టడం గొప్పని కొనియాడారు .26 డిసెంబర్ 1960 లో భూస్వాముల కుట్రలకు బలైపోయిన కేవల్ కిషన్ ముదిరాజ్ ధర్మరణం చెందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు .ఆయన మరణించిన స్థలంలో పోలంపల్లి గ్రామ సమీపంలో విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రతి ఏటా వర్ధంతి రోజున పెద్ద ఎత్తున జాతర నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో బండి గోపాలకృష్ణ ముదిరాజ్ మెదక్ జిల్లా ముదిరాజ్ జేఏసీ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు బాగిర్తి పల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పోల్కంపేట సుధాకర్ ,తమ్మలి గోవిందరాజు, గోదల కృష్ణ,సీతారాం ,సురేష్ ,నిమ్మల నాగులు యెల్మ కన్య శేఖర్, మేకల సందీప్ ,అల్లుడు విజయ్ ,చింతల విజయ్ కుమార్, ఆది సూరి ,మేకల రవీందర్ ,ఇప్ప సత్యనారాయణ ,పొట్ల చెరువు నాగరాజు, బండ రామ్మోహన్ లు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..



**మెదక్ డిసెంబర్ 26 (తరంగాలు)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా విద్యుత్ వైర్ల కింద కట్టిన ఫ్లెక్సీలను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన నవీన్,ప్రశాంత్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే ఎం.పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగిస్తుండగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం నవీన్,పసుల ప్రసాద్ అనే వ్యక్తులు విద్యుత్ వైర్ల కింద కట్టిన ఫ్లెక్సీలను తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు అక్కడికక్కడనే మృతి చాలా బాధాకరం అన్నారు.ఎలాంటి ప్రోగ్రాం జరిగిన కరెంట్ వైర్ల కింద ఫ్లెక్సీలు కట్టడం ప్రమాదకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరం. ఈ సంఘటనకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ,రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే ఎం.పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎర్రుపెక్కిన నారాయణపురం..



**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 26 (తరంగాలు)**
భారత కమ్యూనిస్టు పార్టీ గురువారంతో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహా ప్రదర్శన ర్యాలీ 100 జండాలతో నిర్వహించారు. ప్రజానాట్యమండి కళాకారులు డప్పులతో విప్లవ పాటలతో మండల కేంద్రంలోని వీధుల గుండా మహాప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ర్యాలీలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జీని యాదగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. మహా ప్రదర్శన ర్యాలీ ముగింపు సందర్భంగా స్థానిక చౌరస్తాలో ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ పార్టీ పాల్గొన్నదని గుర్తు చేశారు. పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించడమే కాకుండా నిరుపేదలకు భూమిని పంచిన చరిత్ర సిపిఐ ది అని అన్నారు. డిసెంబర్ 30న నల్గొండలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సిపిఐ పార్టీ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ మహా ప్రదర్శన ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్,కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, పొట్ట శంకరయ్య, మంచాల జంగయ్య, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం,డిసెంబర్ 26 (తరంగాలు)**
ఎస్సై సాయికుమార్ అంత్యక్రియలు గురువారం సాయంత్రం ఆయన స్వగ్రామం మండల కేంద్రమైన కొల్చారంలో జరిగాయి. సాయి కుమార్ అంత్యక్రియల కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఎస్సై కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఎస్సై మృతదేహానికి నివాళులర్పించారు. మెదక్ జిల్లా పోలీసు సిబ్బంది తరపున ఎస్ఐ మహమ్మద్ గౌస్, సీఐ రాజశేఖర్ లు ఎస్సై సాయి కుమార్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాయి కుమార్ బ్యాచ్కు చెందిన ఎస్సైలు ,కామారెడ్డి జిల్లాకు చెందిన పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## పోడు సాగు అనుమతి కోసం ఎఫ్ఆర్వో కు గిరిజనుల వినతి



**కొల్లాపూర్,డిసెంబర్ 26 (తరంగాలు)**
తమకు ప్రభుత్వం ఆర్ఓఎఫ్ కింద భూములకు పట్టాలు ఇచ్చారని,వచ్చే సీజన్ పంట సాగుకు అనుమతి ఇవ్వాలని అమరగిరి గూడెం బాధిత ఆదివాసులు కోరుతూ గురువారం కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అమరగిరి లో పచ్చర్ల గుంత ప్రాంతంలో నిమ్మల నాగన్న కు 6.5 ఎకరాలు, పురుషాల మల్లయ్య 2ఎకరాల8 గుంటలు, పెద్ద లింగన్నకు 1.26ఎకరాలు, ఐలేని కురుమ య్య కు 3.6 ఎకరాలు,నిమ్మల మల్లయ్య కు 5.8 ఎకరాలు, ఐ లేని శివ కు 2.10 ఎకరాల భూములకు తమకు ఆర్ ఓ ఎఫ్ పట్టాలు ఉన్నాయని, భూముల్లో పంట సాగుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎఫ్ఆర్వో చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు

## జిల్లాలో ముగ్గురికి ఏఎస్ఐ గా పదోన్నతులు

-ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ డిసెంబర్ 26 (తరంగాలు)**
మెదక్ జిల్లాలో ముగ్గురికి ఏఎస్ఐ పదోన్నతులు కల్పించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ మెదక్ జిల్లా కు చెందిన ముగ్గురికి హెడ్ కానిస్టేబుల్ లకు ఏ.ఎస్.ఐ లు గా పదోన్నతి పొందారని అన్నారు.గత కొంత కాలంగా ప్రమోషన్స్ గురించి ఎదురుచూస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ కు - ఏ.ఎస్.ఐ లు గా ప్రమోషన్స్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని, ఎన్నో విపత్కర పరిస్థితులలో తమ విధులను సక్రమంగా నిర్వర్తించి,సుధీర్ఘ సర్వీసులో ఎలాంటి రిమార్క్ లేకుండా తమ భాధ్యతను ఏ.ఎస్.ఐ లు గా పదోన్నతి పొందడం సంతోషంగా వుందని, పదోన్నతి పొందడంతో భాధ్యత మరింత పెరిగిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ పోలీస్ స్టేషన్ చెందిన ఎండి ఉమర్, జానీ భాషా, రేగోడు పోలీస్ స్టేషన్ కు చెందిన రాచప్పకు ఏఎస్ఐ బ్యాడ్జిలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## దేశం కోసం, ధర్మ రక్షణ కోసం అంటూ ఎంపీ ఈటల కీలక వ్యాఖ్యలు



**మేడ్చల్,డిసెంబర్ 26 (తరంగాలు)**
దేశ రక్షణ కోసం, ధర్మ రక్షణ కోసం, మన స్వేచ్ఛ కోసం వందల సంవత్సరాల క్రితం అనేక మంది ప్రాణాలు అర్పించారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు వారిని స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. ఈ మేరకు ఇవాళ సికింద్రాబాద్ గురుద్వారాలో వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో ప్రసంగించారు. గురు గోవింద్ సింగ్ ఆయన నలుగురు పిల్లలు యుద్ధంలో మరణించారని తెలిపారు. వారి బలిదానాల నుంచి మనకు ఈ స్వేచ్ఛ స్వతంత్రాలు వచ్చాయన్నారు. సిక్కు గురుదేవుల, వారి పిల్లల త్యాగాలను భవిష్యత్తు తరాలు గుర్తు చేసుకునే విధంగా ఉండాలని, స్ఫూర్తి పొందాలని భారత ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వెల్లడించారు.బిర్సా ముండాతో పాటు అనేక మంది రియల్ హీరోస్ ఆఫ్ ఇండియాను గుర్తించి వారి జయంతులు, వర్ధంతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ అమరుల త్యాగాలు వృధా కావని చెప్పారు. వందల ఏళ్ల పాటు భరత జాతి ఏకోన్ముఖమై స్వాతంత్రం కోసం పోరాడారని, లక్షలాది మంది జైలు పాలయ్యారని గుర్తుకు చేశారు. వేలాదిమంది ప్రాణత్యాగాలు చేశారని, ఆ త్యాగాల ఫలితమే మన స్వాతంత్రమని వివరించారు. వీర్ బాల్ దివస్ పేరుతో ప్రధానమంత్రి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా జాతి స్ఫూర్తి పొందాలని ఈటల రాజేందర్ అన్నారు.

## రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి...



**దమ్మపేట,డిసెంబర్ 26 (తరంగాలు)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని అన్ని చాంబర్లు తిరిగి పరిశీలించారు. అనంతరం సుమారు 30 నిమిషాలకు పైగా తహశీల్దార్ గదిలో కూర్చొని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గతంలో జరిగిన సక్సెషన్, మ్యుటేషన్, రిజిస్ట్రేషన్, పార్టిషన్ అప్లికేషన్లను పరిశీలించారు. అనంతరం దరఖాస్తుదారులకు నేరుగా ఫోన్లు చేసి కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు అధికారులు తెప్పించుకున్నారు.భూములు రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పనులకు ఏమైనా వస్తే అధికారులు ఏమైనా లంచాలు అడుగుతున్నారా, అధికారుల వ్యవహార శైలి ఎలా ఉంది అని నేరుగా లబ్ధిదారులకు కాల్ చేసి వివరాలు తెలుసుకున్నారు. దమ్మపేట రెవెన్యూ కార్యాలయం పై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని అందుకే తనిఖీ చేసినట్లు దరఖాసుదారులకు తెలిపారు. దమ్మపేట తహశీల్దార్ సెలవులో ఉండటంతో దమ్మపేట డిప్యూటీ తహశీల్దార్ నుండి వివరాలు సేకరించారు. అక్కడే ఉన్న ఆర్డీవో, డిప్యూటీ తహశీల్దార్ ద్వారా అన్ని రికార్డులు తెప్పించుకొని పరిశీలించారు. వారసులు కానీ వారికి పట్టా బదలాయింపులు చేయొద్దని హెచ్చరిస్తూ ఆదేశించారు.

# పొరాటయోధుడు,పేదల ఆరాధ్యదైవం కామ్రేడ్ కెవల్ కిషన్..





**-ప్రజలు ఒక వ్యక్తిని అభిమానిస్తే, గుండెల్లో పెట్టుకుని కొలుస్తారు**

**-అనడానికి నిదర్శనమే కెవల్ కిషన్..**


**-ఆయన పోరాటం నేటి తరానికి స్పూర్తి...నీలం మధు ముదిరాజ్..**

**చేగుంట డిసెంబర్ 26 (తరంగాలు)**
పేదల సంక్షేమం కోసం పరితపించిన పోరాట యోధుడు కామ్రేడ్ కేవల్ కిషన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు అన్నారు.మెదక్ జిల్లా చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో స్వర్గీయ కేవల్ కిషన్ ముదిరాజ్ స్మారకర్తము ఆయన సమాధి వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించే జాతరలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్,ఎం ఎల్ సి శుభాష్ రెడ్డి,తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్,కెవల్ కిషన్ కూతురు డాక్టర్ వీణ కుమారి గార్లతో కలిసి నీలం మధు పాల్గొని ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి



ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు కేవల్ కిషన్ అన్నారు.మెదక్ ప్రాంతంలోని జమిందారుల ఆగడాలతో విసిగి వేసారిన పేదలను ఒక్కటి చేసి ప్రజాపోరాటాలు నిర్వహించారని తెలిపారు. దున్నేవాడికే భూమి అంటు భూ పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిపెట్టారని కొనియాడారు. అలాగే కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి హక్కుల సాధనకు కృషి చేశాడన్నారు. అలాంటి మహనీయున్ని ప్రజలు స్మరించుకుంటు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి చుట్టూ ఎడ్లబండ్లను తిప్పుతూ జాతరను చేయడం ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల కోసం జీవించి ప్రాణాలర్పించిన మహనీయులని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని కొలుస్తారనడానికి నిదర్శనమే కెవల్ కిషన్ పోరాటం అన్నారు. అలాంటి మహనీయుని స్పూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పుట్టి అక్షయ్, మాజీ సర్పంచ్ సత్యం,స్వరూప, కోట్ల పుష్పలత ముదిరాజ్ సత్యనారాయణ, గోపాలకృష్ణ, శ్రీకాంత్,శివన్న, బోయిని అరుణ, శివ, సంతోష్, దుబ్బాక భాస్కర్,జలిగారి ఎట్టయ్య, సుంకరబోయిన మహేష్, నారబోయిన శ్రీనివాస్, పిల్లుట్ల గంగాధర్, సదుల్నగర్ కృష్ణ, సత్యం, మణిదీప్, తలారి భిక్షపతి, ఉత్సవ నిర్వాహకులు, తధితరులు పాల్గొన్నారు.

## వేములవాడ-కరీంనగర్ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం..



**వేములవాడ డిసెంబర్ 26 (తరంగాలు)**
వేములవాడ - కరీంనగర్ ప్రధాన రహదారిలోని బోయినిపల్లి మండలం వెంకట్రావు పేట వద్ద గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీని వెనక నుండి కారు అతివేగంగా వెళ్లి ఢీ కొనడంతో కారులోని ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదానికి గురైన వారు కరీంనగర్ సమీపంలోని తిమ్మాపూర్ కు చెందిన వారిగా గుర్తించారు. తిమ్మాపూర్ కు చెందిన అయ్యప్ప స్వాములు కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ రాజన్నను దర్శించుకుని తిరిగి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మనస్థాపానికి గురై బిఎస్సి నర్సింగ్ హెూమ్ విద్యార్థిని ఆత్మహత్య




**కదిరి,డిసెంబర్ 26 (తరంగాలు)**
తనకల్లు మండలం రాచేపల్లి గ్రామం బండకాడపల్లి గ్రామానికి చెందిన శ్రావణి వయసు 22 సంవత్సరాలు బీఎస్సీ నర్సింగ్ హెూమ్ పూర్తి చేసి 23వ తారీకు సాయంత్రం ఎవరూ లేరని సమయంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది,బత్తలపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినదని తల్లిదండ్రులు పెళ్లి చేసుకోమని మందలించినందున మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నదని మృతురాలు తండ్రి సత్యనారాయణ తెలియజేశారు,వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశానని ఎస్సై గోపి తెలియజేశారు.

## ఘనంగా భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి శత జయంతి వేడుకలు



**కూకట్ పల్లి డిసెంబర్ 26 (తరంగాలు)**
అటల్ బీహారీ వాజపేయి 100 వ జయంతి వేడుకలలో భాగంగా గురువారం బాలాజీ నగర్ డివిజన్ కె పీ హెచ్ బీ కాలనీ టెంపుల్ బస్టాప్ లో డివిజన్ కార్యదర్శి లక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం చేయడం జరిగింది. వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్రృమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి ఎస్.ప్రీతం రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. వి సత్యనారాయణ, సూరిబాబు, కె పీ హెచ్ బీ డివిజన్ జనరల్ సెక్రటరీ వరలక్ష్మి, రవి , నర్సింహులు,రాజిరెడ్డి ,యువ మోర్చ అధ్యక్షుడు హుస్సేన్, సులోచన, రాము సీనియర్ నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం



**కల్వకుర్తి, డిసెంబర్ 26 (తరంగాలు)**
మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు."మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నా," అని ఆయన అన్నారు. "డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని," కొనియాడారు ."తన సానుకూల ఆలోచనలతో, ఆర్థిక సంస్కరణలతో భారత దేశాన్ని ప్రపంచ పటంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ గారి పాత్ర అనన్యమని," అభిప్రాయపడ్డారు. "ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నా," అని పేర్కొన్నారు.

# బిజినెస్

## రూ.79 వేలకు చేరువలో బంగారం..!



దేశ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.250 పెరిగి రూ.78,850లకు చేరుకున్నది. మంగళవారం తులం బంగారం ధర రూ.78,600 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర వరుసగా మూడో సెషన్ లోనూ రూ.300 వృద్ధి చెంది రూ.90,800లకు చేరుకుంది. మంగళవారం కిలో వెండి ధర రూ.90,500 వద్ద ముగిసింది. ఇక గురువారం 99.5 శాతం స్వచ్ఛత గత బంగారం తులం ధర రూ.250 పెరిగి రూ.78,450లకు చేరుకుంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర రూ.442 వృద్ధితో రూ.76,712 వద్ద స్థిర పడింది. మార్చి వెండి డెలివరీ కిలో ధర రూ.343 పెరిగి రూ.89,669లకు చేరుకున్నది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ లో ఔన్స్ బంగారం ధర 9.10 డాలర్లు పుంజుకుని 2664.60 డాలర్లకు చేరుకున్నది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 30.34 డాలర్లు పలికింది.

## లాభాలతో మొదలై.. ఫ్లాట్‌గా స్టాక్స్ ముగింపు..!



అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో గురువారం ఉదయం పుంజుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు మధ్యాహ్నం ట్రేడింగ్ ముగిసే సమయానికి ఫ్లాట్‌గా ముగిశాయి. బీఎస్ఈ -30 ఇండెక్స్ సెన్సెక్స్ 0.39 పాయింట్ల నష్టంతో 78,472.48 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 78,898.37 పాయింట్ల గరిష్టానికి చేరుకుని 78,173.38 పాయింట్ల కనిష్టానికి పతనమైంది. మరోవైపు, ఎన్ఎస్ఈ -50 సూచీ నిఫ్టీ 22.55 పాయింట్ల పతనంతో 23,570.20 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 23,854.50 పాయింట్ల గరిష్ట స్థాయికి, తిరిగి 23,653.60 పాయింట్ల కనిష్టానికి పతనం అయ్యాయి.ఎన్ఎస్ఈ-50లో 31 స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి ఇండియా, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ తదితర స్టాక్స్ 5.23 శాతం వరకూ లాభ పడ్డాయి. మరోవైపు టైటాన్, ఏషియన్ పెయింట్స్, గ్రాసిం, జేఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా కన్జూమర్ ప్రోడక్ట్స్ సహా 18 మంది స్టాక్స్ నష్టపోయాయి. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.02, మిడ్ క్యాప్ 0.12 శాతం లాభాలు గడించాయి. సెన్సెక్స్ లో అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహింద్రా, మారుతి సుజుకి, సన్ ఫార్మా, భారతీ ఎయిర్ టెల్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్ లాభ పడితే, టైటాన్, ఏషియన్ పెయింట్స్, జోమాటో, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, రిలయన్స్ స్టాక్స్ పతనం అయ్యాయి.

## జీరో డౌన్‌పేమెంట్‌తో ఎంజీ కార్లు

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఆకర్షణీయమైన పథకాలను ప్రవేశపెడుతున్నాయి. పలు మాడళ్లపై రాయితీలు ప్రకటిస్తున్న సంస్థలు.. దీంట్లోభాగంగా జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ ఇండియా సరికొత్త ప్రణాళికను అందుబాటులోకి తీసుకొచ్చింది.కంపెనీకి చెందిన ఎంజీ ఆస్టర్, ఎంజీ హెక్టార్‌లను కొనుగోలు చేసిన వారికి జీరో డౌన్‌పేమెంట్‌తో 100 శాతం రుణాన్ని అందిస్తున్నట్లు వెల్లడించింది. విడిభాగాలకోసం కూడా రూ.50 వేల వరకు నిధులు కూడా అం దించనున్నది. ఈ ఆఫర్ ఈ నెల చివరి వరకు మాత్రమే.




## కొన్‌స్టాస్‌ను భుజంతో ఢీకొట్టిన కోహ్లీ

### కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత




మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగవ టెస్టులో.. యువ బ్యాటర్ సామ్ కొన్‌స్టాస్‌ను ..కోహ్లీ భుజంతో ఢీకొట్టాడు. క్రీజ్‌పై ఎదురెదురుగా నడుస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. ఆ ఘటన పట్ల ఐసీసీ చర్యలు తీసుకున్నది. కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ పదవ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. పిచ్‌పై ఎదురెదురుగా వెళ్తున్న సమయంలో.. కొన్‌స్టాస్ భుజాన్ని కోహ్లీ తాకాడు. ఆ తర్వాత ఇద్దరూ ఒకర్ని ఒకరు తిరిగి చూసుకున్నారు. కొన్ని మాటలు అనుకున్నారు. మరో బ్యాటర్ ఖవాజా వచ్చి ఆ గొడవను కూల్ చేసే ప్రయత్నం చేశాడు.ఇద్దరు ప్లేయర్లతో చర్చించిన ఆన్‌ఫీల్డ్ అంపైర్లు.. కోహ్లీపై లెవల్ 1 అభియోగాన్ని నమోదు చేశారు. ఆ నేరం కింద అతనికి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించారు. కోహ్లీకి ఒక మ్యాచ్ నిషేధం విధించే అవకాశాలు ఉన్నట్లు తొలుత కొందరు మాజీ క్రికెటర్లు అంచనా వేశారు. లెవల్ 2 నేరం అయితే కోహ్లీ నాలుగు పాయింట్లు కోల్పోయేవాడు. దాని వల్ల అతను ఓ టెస్టు మ్యాచ్‌ను దూరం అయ్యే అవకాశాలు ఉండేవి. క్రికెట్‌లో ఎటువంటి భౌతికపరమైన దాడి .. ఐసీసీ నియమావళిని ఉల్లంఘించినట్లు అవుతుంది. కోహ్లీ భుజం తాకిన ఘటనపై కొన్‌స్టాస్ స్పందించాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత మాట్లాడుతూ.. అతనేమీ కావాలని భుజాన్ని ఢీకొట్టలేదన్నాడు. అకస్మాత్తుగా కోహ్లీ తనవైపు దూసుకొచ్చాడని, క్రికెట్‌లో ఇదంతా జరుగుతుందన్నాడు. ఇద్దరమూ భావోద్వేగానికి లోనైట్లు చెప్పాడు. ఈ ఘటన జరిగిన సమయంలో కొన్‌స్టాస్ 27 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో అతను బుమ్రా బౌలింగ్‌లో రెండు ఫోర్లు, ఓ సిక్సర్ కొట్టాడు.

## బుమ్రా అరుదైన ఘనత

### టెస్టు ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్లకు చేరిక




టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఐసీసీ టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నాడు. కాగా ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో బుమ్రా.. తన రేటింగ్ పాయింట్లను మెరుగుపరుచుకున్నాడు. బ్రిస్బేన్ టెస్టులో 9 వికెట్లతో సత్తా చాటడంతో అతడి ఖాతాలో 14 రేటింగ్ పాయింట్లు (మొత్తంగా 904) చేరాయి.గతంలో భారత్ నుంచి స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రమే ఈ ఘనతను అందుకున్న బౌలర్‌గా నిలిచాడు. మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా ఇదే జోరును కొనసాగిస్తే అతడి రేటింగ్ పాయింట్లు మరింత మెరుగవుతాయి. బౌలర్ల ర్యాంకింగ్స్ జాబితాలో బుమ్రా తర్వాత రబాడా, హేజిల్‌వుడ్, కమిన్స్ కొనసాగుతున్నారు.

# స్పోర్ట్స్

## తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న పీవీ సింధు దంపతులు




భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు-దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.కాగా, పీవీ సింధు వెంకట దత్తసాయి వివాహం ఈనెల 22న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ సరస్సులో 21 ఎకరాల్లో విస్తరించిన ఒక దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. ఇక పెళ్లికి సంబంధించిన ఫొటోలను కూడా సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

MOVIES TIME

శుక్రవారం 27 ,డిసెంబర్ 2024

తరంగాలు



# యూఐ సినిమాతో యూత్ క్రష్ గా మారిన రీష్మా..

## ఈ హీరోయిన్ వయసు ఎంతో తెలిస్తే..

కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర నటించిన యూఐ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో యూత్ క్రష్ గా మారింది రీష్మా నానయ్య. ఇప్పుడు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి గూగుల్ సెర్చ్ చేస్తున్నారు నెటిజన్స్. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి. రీష్మా నానయ్య.. యూఐ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది.ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ అమ్మడు వయసు తెలిసి షాకవుతున్నారు నెటిజన్స్. ఇప్పుడిప్పుడే సినీ పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకుంటున్న రీష్మా 28 ఏప్రిల్ 2001న జన్మించింది.అవును.. ఈ అందమైన అమ్మాయి 2K పిల్ల. ప్రస్తుతం ఈ బ్యూటీ వయసు కేవలం 23 ఏళ్లు మాత్రమే. 17 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రీష్మా అనేక చిత్రాల్లో నటించింది.కానీ ఇప్పుడు ఉపేంద్ర నటించిన యూఐ సినిమాతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం రీష్మా పేరు సోషల్ మీడియా తెగ మారుమోగుతుంది. ఈ బ్యూటీని పుష్ప 2లో కిస్సిక్ ఫేమ్ శ్రీలీలతో పోలుస్తున్నారు నెటిజన్స్.



# ప్రేక్షకుల ముందుకు వస్తున్న అనగనగా ఒక రాజు


## -నవీన్ పొలిశెట్టి ప్రీవెడ్డింగ్ వీడియో రిలీజ్

జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు. చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.



# ఎల్లమ్మలో నాయికగా సాయిపల్లవి

సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించిందట. అయితే ఈ వార్తలో వాస్తవమేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.



# క్రైమ్ థ్రిల్లర్‌గా వస్తున్న నాని

నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. సక్సెస్‌ఫుల్ 'హిట్' సినిమా ఫ్రాంఛైజీలో వస్తున్న మూడో చిత్రమిది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. శ్రీనిధిశెట్టి కథానాయిక. ప్రస్తుతం కశ్మీర్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నాని.. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని ట్కస్టెలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. కశ్మీర్ షెడ్యూల్‌లో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నామని, ఇవి సినిమాలో హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. వచ్చే ఏడాది మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జే మేయర్, రచన-దర్శకత్వం: శైలేష్ కొలను.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com